అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 25 జూలై 2023 పేజీలు : 04

ఎన్.రఘు వీరారెడ్డితో బెస్తరపల్లి జికె. కృష్ణమూర్తి ←

నా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి..

- ధైర్యంగా ముందుకెళ్లు.. గోహెడ్ (ముందుకెళ్లు) అన్న మాజీ మంత్రి రఘువీరా
- ఏ పార్టీలో చేరాలో రఘువీరాతో చర్చించిన కళ్యాణదుర్గంకి చెందిన బెస్తరపల్లి జికె కృష్ణమూర్తి
- మాజీ ఏపి పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డితో ప్రజా సేవకుడు బెస్తరపల్లి జికె.కృష్ణమూర్తి బేటి

అనంతపురం, జులై 24 ప్రభాతవార్త బ్యూరో

మడకశిర నియోజకవర్గం నీలకంఠాపురం గ్రామంలో ఆయన స్వగృహంలో మాజీ ఏపి సిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డితో కళ్యాణదుర్గం నియోజకవర్గం బెస్తరపల్లి గ్రామానికి చెందిన ప్రజా సేవకుడు శ్రీశ్రీశ్రీ అక్కమ్మ అమ్మవారి భక్తుడు జికె.కృష్ణమూర్తి సమావేశం అయ్యారు. తాజా రాజకీయాలపై చర్చించారు. త్వరలో తాను రాజకీయ రంగ ప్రవేశంపై నిర్ణయం తీసుకునే సమయంలో ఈ బేటి చాలా ప్రాధాన్యత సంతరించుకుంది. ఇదే విషయంపై ఆయనకు తెలియజేయగా నా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, నీ ఎదుగుదలకు నా వంతుగా సహకారం అందిస్తానని మాట ఇచ్చారు. ఏ పార్టీలోకి చేరే విషయంలో చర్చించినట్లు విశ్వసనీయ సమాచారం. కళ్యాణదుర్గం నియోజ్కవర్గం అభివృద్ధి కోసం మరింత ముందుకెళ్లాలని సూచించారు. ధైర్యంగా ముందడుగు వేశారు. నీ వెనుక అందరూ ఉంటారు.. గోహెడ్ (ముందుకెళ్లు) అని ఆయన అన్నారు.

భవిష్యత్తు టిడిపిదే

- చంద్రబాబు ముఖ్యమంత్రి కావటం ద్వారనే అభివృద్ధి సాధ్యం
- కత్రిమల, కోనేపల్లి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి నేత పెరుమాళ్ళ

ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తున్న పెరుమాళ్ళ

అస్థవ్యస్థంగా తయారైన డ్రైనేజీ కాలువను పరిశీలిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి

పామిడి, జులై 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో నీచ రాజకీయాలకు పాల్పడుతూ అరాచక పాలనను కొనసాగిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని భవిష్యత్తు టిడిదేనని రాబోవు ఎన్నికల్లో విజయం సాధించి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి పదవిని అధిరోహిస్తారని గుంతకల్లు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తున్న చంద్రబాబునాయుడు లక్ష్యానికి అనుగుణంగా కార్య క్రమాలను నిర్వహిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి సోమవారం మండల పరిదిలోని కత్రిమల, కోనేపల్లి గ్రామాల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈసందర్భంగా పెరుమాళ్ళ జీవానందరెడ్డి మాట్లాడుతూ కత్రిమల రోడ్డు అద్వాన్నంగా తయారైందని గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారైనప్పటికీ అధికారయంత్రాంగం స్పందించిన దాఖలాలు లేవని విమర్శించారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఇసుక, లిక్కర్ మాపియా, భూదందాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందని ఇదేక్రమంలో రైతన్నలు పండిస్తున్న పంటలకు గిట్టుబాటు ధర దక్కక వారంతా దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అందకారంగా మారిందని ఫలితంగా అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా తయారైందని ఆరోపించారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో రాబోవు ఎన్నికల్లో ప్రజలకు టిడిపి ఇస్తున్న హామీలను వివరించేందుకు చంద్రబాబునాయుడు మహాశక్తి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలియజేశారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిండిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్నివిధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటింటికి మంచినీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అందజేయాలని నిర్ణయిస్తూ చంద్రబాబు నాయుడు అన్నివర్గాల భవిష్యత్తుకు గ్యారెంటీని ఇస్తున్నారన్నారు. అనంతరం కోనేపల్లిలో పలువురు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ఆద్వర్యంలో టిడిపిలో చేరగా ఆయన వారికి కండువాలతో సాదారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో టిడిపి శ్రేణులు, పిజేఆర్ ట్రస్టు సభ్యులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

పలువురుని టిడిపిలోకి ఆహ్వానిస్తున్న పెరుమాళ్ళ

జగనన్నకు చెబుదాం పిటిషన్లు

ఒక్కటి కూడా బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లరాదు

- అర్జీదారునికి న్యాయం జరగాలి - గడువులోపే అత్యంత నాణ్యతగా అర్జీలకు పరిష్కారం చూపించాలి
- అధికారులు నిత్యం మానిటర్ చేయాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి

అనంతపురం కలెక్టరేట్, జూలై 24 ప్రభాతవార్త

జగనన్నకు చెబుదాం పిటిషన్ల పరిష్కారంలో నాణ్యత మరింత పెంచాలని, గడువులోపే అత్యంత నాణ్యతగా అర్జీలకు పరిష్కారం చూపించి అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి మరింత పెరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కలెక్టర్ గాయత్రిదేవి, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంతకుమార్, ఆర్డీఓ మధుసూదన్, డిప్యూటి కలెక్టర్ శంకరయ్య, హౌసింగ్ పిడి కేశవనాయుడు, డిఇఓ సాయిరామ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 544 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల అధికారులతో వివిధ సమస్యలపై మాట్లాడి జిల్లా కలెక్టర్ పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమం కింద వస్తున్న స్పందన గ్రీవెన్స్ పిటిషన్ల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. జగనన్నకు చెబుదాం పిటిషన్లు ఒక్కటి కూడా బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా చూడాలన్నారు. గడువులోపే అత్యంత నాణ్యతగా అర్జీలకు పరిష్కారం చూపించాలన్నారు. వివిధ శాఖల జిల్లా అధికారులు నిత్యం మానిటర్ చేయాలన్నారు. జగనన్నకు చెబుదాం సంబంధించి పరిష్కరించని పిటిషన్లకు ఫోన్లు చేస్తున్నారా లేదా అనేది పరిశీలించాలన్నారు. అధికారులు వ్యక్తితంగా అర్జీదారునికి ఫోన్‌చేసి పిటిషన్‌కు నాణ్యమైన పరిష్కారం చూపించారా లేదా అని అడిగి తెలుసుకోవాలన్నారు. సంతృప్తి స్థాయి లేకపోతే ఎందుకు సంతృప్తి చెందలేదు అనేది తెలుసుకుని అర్జీదారు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాల్సిన బాధ్యత అధికారులపై వుందన్నారు. జగనన్నకు చెబుదాంకు సంబంధించి పరిష్కరించిన పిటిషన్లలో ఎక్కువగా రెవెన్యూకు సంబంధించి సంతృప్తి చెందలేదు అని చెబుతున్నారని, అలాగే పంచాయతీరాజ్, ఎస్పిడిసిఎల్, అగ్రికల్చర్, సర్వే, తదితర శాఖల పరిధిలో సంతృప్తి చెందలేదు అనేది ఎక్కువగా వుందన్నారు. తిరిగి అర్జీలు రాకుండా మరింత ప్రత్యేక దృష్టి పెట్టి అర్జీలకు పరిష్కారం చూపించాల్సి వుందన్నారు. 24 గంటల్లో గడువు పూర్తి అయ్యే అర్జీలు వెంటనే పరిష్కరించాలన్నారు. అనంతపురం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జగనన్నకు చెబుదాం కంట్రోల్ రూములో ఉదయం, సాయంత్రం ఫోన్ చేస్తూ జగనన్నకు చెబుదాం పిటిషన్లకు సంబంధించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో వున్న ఈకెవైసి పెండింగ్‌ను సోమవారం లోపు పూర్తి చేయాలన్నారు. రాయదుర్గం, గుత్తి, తాడిపత్రి, తదితర అర్బన్ ప్రాంతాల్లో రాప్తాడు, కనేకల్, తదితర మండలాల్లో ఎక్కువగా ఈకెవైసి పెండింగ్ వుందని, మండల ఆడిట్ టీంలు వెంటనే ఈకెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు. రీఓపెన్ కాకుండా అర్జీలను పరిష్కరించాలని, అర్జీలు వచ్చిన వెంటనే పరిశీలించి సత్వర పరిష్కారం చూపించాలని ఇందులో ఎలాంటి అలసత్వం వుండరాదన్నారు. పంచాయతీ నిధులను ప్రభుత్వం వెంటనే జమ చేసి పంచాయతీ అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని రాష్ట్ర పంచాయతీరాజ్ సభ్యులు ఏలూరు రంగయ్య, నాయకులు దేగల కృష్ణమూర్తి, ఇస్మాయిల్, వెంకటనరసనాయుడు, గోనుగుంట్ల నాగభూషణం, ముత్యాలనాయుడులు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

స్పందన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు

స్పందన అర్జీలను మనసు పెట్టి పరిష్కరించండి

-సెప్టెంబర్15లోపు ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు పూర్తీ చేయాలి -జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

స్పందనలో అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

శ్రీసత్యసాయి జిల్లా, జులై 24, ప్రభాతవార్త ప్రతినిధి:

ఎంతో నమ్మకంతో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి కలెక్టరేట్‌కు విచ్చేసి స్పందన గ్రీవెన్స్ నందు అర్జీలు సమర్పించే ప్రజల యొక్క సమస్యలను సంబంధిత అధికారులు మనస్సు పెట్టి పరిష్కరం చూపించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులు ఆదేశించారు. సోమవారం స్పందన కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్‌తో పాటు డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిఆర్‌డిఏ పిడి నరసయ్య, గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి తదితర అధికారులు 283 అర్జీలను స్వీకరించారు. అనంతరం ఆయాశాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల్లో సంతృప్తి స్థాయిని పెంచే విధంగా జగనన్నకు చెబుదాం అర్జీలకు ఎలాంటి అలసత్వం హించకుండా పరిష్కారం చూపించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌లు సెప్టెంబర్ 15లో పూర్తయ్యే విధంగా ప్రతి 15 రోజులకు ఒక సారి స్టేజి మార్పులు ఖచ్చితంగా జరిగేలా లక్ష్యాలకు అనుగుణంగా పూర్తి చేయాలన్నారు. ఇందుకు పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లు, ఎంపిడిఓలు సమన్వయంగా పనులు ముమ్మరం చేయాలన్నారు. వివిధ మున్సిపాలిటీలు, మండలాల్లో ఫీవర్ సర్వే వెనుకబడి ఉన్నారని, పరోగతి చూపాలని డిఎంహెచ్ఓ డా.ఎస్.వి.కృష్ణారెడ్డిని ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. గడపగడపకు మన ప్రభుత్వంలో మంజూరుచేసిన పనులన్నీ ఆన్‌లైన్‌లో అప్‌లోడు కావాలన్నారు. ప్రారంభం కాని పనులు వెంటనే ప్రారంభించాలని, ప్రోగ్రెస్‌లో ఉన్నవి వెంటనే పర్తయ్యే దశకు చేరాలని, పూర్తయిన వాటికి బిల్లుల అప్‌లోడ్ చేయాలన్నారు. ఉఆపధి పనులు వేంగవంతం చేయాలని పిడిని ఆదేశించారు. జగనన్న సురక్షలో 11 రకాల సేవలను ఉచితంగా అందించాలన్నారు. ఇతర సేవలకు దరఖాస్తులు వచ్చినా కూడా స్వీకరించాలని, తిరస్కరించకూడదన్నారు. జారీ అయిన ధృవపత్రాలు వెంటనే అందజేయాలని, క్యాంప్ నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు. నెలాఖరు నాటికి నూరుశాతం సిసిఆర్‌సి కార్డులు పంపిణీ పూర్తీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఇందుకు వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సమన్వయంతో పనిచేసి గ్రామ స్థాయిలో కౌలు రైతులందరికీ కార్డులు పంపిణీ చేపట్టాలన్నారు. ఎన్నికల విధులకు వాలంటీర్లను దూరంగా ఉంచాలని, ఎన్నికల సంఘం ఆదేశాలను జిల్లాలో ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. బూత్‌లెవల్ అధికారుల వెంటనే ఇంటింటికి వాలంటీర్లు ఎట్టిపరిస్థితుల్లో వెళ్ళరాదని, ఈ సూచనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రెడ్డి, జిల్లా డిపిఓ విజయ్ కుమార్, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, పట్టుపరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, సర్వే అండ్‌ల్యాండ్‌రికార్డ్ ఎడి రామకృష్ణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, డ్వామా పిడి రామాంజినేయులు, సోషల్ వెల్ఫేర్ శివర ంగ ప్రసాద్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట ఇచ్చాం... 25 ఏళ్ల ప్రజల కలను నెరవేర్చాం

- ఇళ్ల పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే,అధికారులు, ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్,జూలై24ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కక్కలపల్లి కాలనీ పంచాయితీలోని సుందరయ్య కాలనీ, జాకీర్ కొట్టాల,బిఎన్ఆర్ కాలనీ,దండోర కాలనీ,ఆదర్శ కాలనీ, జీఎం కాలనీలలో ఇల్లు నిర్మించుకున్న వారికి ఇంటీ పట్టాలు ఇస్తామని 2019 ఎన్నికల సమయంలో మాట ఇచ్చామని ఇచ్చిన మాట ప్రకారం నేడు 540 మందికి ఇంటీ పట్టాలు లేని పేద ప్రజలందరి పట్టాలు అందించామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలిపారు.సోమవారం రెవిన్యూ అధికారులు సుందర్య కాలనీలో పేద ప్రజలకు ఇంటీ పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కాలనీల ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్కలపల్లి కాలనీ పంచాయితీలో ఆరు కాలనీలు ఏర్పాడి దాదాపుగా 25 సంవత్సరాలు అయిన ఏ ఒక్క ఇంటీకి పట్టాలు లేవని గత ప్రభుత్వంలో పరిటాల సునీత మంత్రిగా ఉన్న ఈ కాలనీకు పట్టాలు అందించాలని ఏ నాడు ఆలోచన చేసిన పాపనపోలేదని ఆమె ఇక్కడ ప్రజలను ఓటు బ్యాంక్‌గానే చూశారు తప్ప కాలనీ ప్రజలకు మంచి చేయాలని ఆలోచించలేదన్నారు. 2019 ఎన్నికల సమయంలో నేను గెలిస్తే ఈ కాలనీలకు పట్టాలు అందించడం జరుగుతుందని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని వివిధ కారణాల వల్ల పట్టాలు పంపిణీ కాస్తా ఆలస్యం అయిందని ఇచ్చి మాట ప్రకారం నేడు 540 మందికి ఇంటీ పట్టాలు అందజేశామన్నారు.మిగిలిన వారు వంకపోరంబోకు స్థలంలో నిర్మించుకోవడం జరిగిందని వాటీకి కూడా త్వరలోనే పరిష్కరం చూపుతామని ప్రజలకు తెలియజేశారు.95 మందికి ఓటిఎస్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకుడు ధనుంజయ యాదవ్,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య, వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,జెడ్పిటిసి చంద్రకుమార్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్లు నాగేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి,యూత్ కన్వీనర్ కె.డాక్టర్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ బండి పవన్‌కుమార్,సర్పంచ్ తేజశ్వణీ,ఎంపిటిసిలు గాయిత్రిదేవి,వడ్డే శ్రీనివాసులు, తహాశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపిడిఓ వై.పుల్లయ్య,వైకాపా నాయకులు,వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

- అభివృద్ధికి ప్రతిపక్షాలు అడుగడుగునా అడ్డు - గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి

సంక్షేమ కరపత్రాలను అంజదేస్తున్న ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, జులై 24 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభత్వం కార్యక్రమంలో సోమవారం పట్టణంలోని 9, 10 వార్డుల సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పాల్గొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆయన సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివక్షతకు తావు లేకుండా వార్డు/గ్రామ సచివాలయ వ్యవస్థలను తీసుకొచ్చి అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగాఇ చొరవ తీసుకుంటున్నారనాను. కనీ వినిఎరుగని రీతిలో సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు జరుగుతున్న అభివృద్దిని చూసి ఓర్వలేని చంద్రబాబు ఆయన దత్త పుత్రుడు పవన్ కళ్యాణ్‌లు ఇష్టాను సారంగా ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ బురద జల్లే కార్య క్రమాలుచేస్తున్నారని ఆరోపించారు. అభివృద్ధికి సహకరించాల్సిన ప్రతిపక్షాలు అడుగ దుగునా అడ్డు తగులుతున్నారని విమర్శించారు. వీరి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం వైకాపా పార్టీదేన ని ధీమా వ్యక్తం చేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే వార్డు పరిది లోకి రాగానే వైఎస్ఆర్ సిపి నాయకులు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ చైర్‌పర్సన్ నజిము న్నీసా సాధిక్, స్తానిక కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించినప్పటి నుంచి

వైసీపీ నాయకులకు మతిభ్రమించింది

- టీడీపీ, పథకాలను చూసి వైసిపి నాయకులు తమ పని అయిపోయిందనుకుంటున్నారు
- ఈ పథకాలపై ప్రజలు హార్షం వ్యక్తం చేస్తున్నారు
- మినీ మేనిఫెస్టో ప్రచార కార్యక్రమంలో మాజీ మంత్రి పరిటాల సునీత

మినీ మేనిఫెస్టోను ప్రచారంచేస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత తదితరులు



చెన్నేకొత్తపల్లి, జులై 24 ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబునాయుడు మినీ మేనిఫెస్టో ప్రకటించిన తర్వాత వైసీపీ నాయకులకు మతి భ్రమించిందని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. సోమవారం, శ్రీ సత్యసాయి జిల్లా, చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గ్రామంలో మినీ మేనిఫెస్టోపై ప్రచార కార్యక్రమాన్ని, స్థానిక నాయకులతో కలసి ఇంటింటికీ వెళ్లి మేనిఫెస్టోకి సంబంధించిన కరపత్రాలను, ప్రజలకు అందజేశారు. అందులో ఉన్న ప్రతి పథకం గురించి ఆమె ప్రజలకు వివరించారు. గ్రామానికి వచ్చిన పరిటాల సునీత ముందుగా, ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. కేవలం 6 పథకాలతో మహిళలు, యువత, రైతులు, బిసిల భవిష్యత్తుకు భరోసా కల్పిస్తున్నారన్నారు.

ముఖ్యంగా మహిళలకు అమ్మకు వందనం, పెన్షన్ కార్యక్రమం అలాగే మూడు సిలిండర్లపై హర్షం వ్యక్తం చేస్తున్నారని సునీత న్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, పెద్ద ఎత్తున ఉద్యోగాల కల్పన, టిడిపితోనే సాధ్యమని స్పష్టం చేశారు. ప్రతియేటా రైతులకు పెట్టుబడి కోసం అందిస్తామన్న సాయం పట్ల కూడా రైతులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, దండు ఓబులేసు, మాజీ ఎంపిపి అమరేంద్ర, గేట్ కిష్ట, మాజీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, శీనా, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిసి బస్సులకు కష్టకాలం.. ఆందోళనలో ప్రయాణికులు

కాలం చెల్లిన బస్సు ఆగి ఉన్న దృశ్యం

బొమ్మనహాళ్, జులై 24 ప్రభాతవార్త మండలం మీదుగా బళ్లారి, కణేకల్ వెళ్తున్న ఉరవకొండ డిపోకు చెందిన ఆర్టిసి బస్సు సోమవారం బొమ్మనహాళ్ క్యాంపులో మొరాయించింది. బళ్లారి నుంచి కణేకల్లుకు వెళ్లే ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రయాణికులు మాట్లాడుతూ.. ఆర్టిసి బస్సులకు రంగులు వేశారు.. మరమ్మత్తులు మరిచారని, మగ్యానికి చేరే దాకా నమ్మకం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉండే బస్సు చార్జీల కన్నా అదనంగా చార్జీలు పెంచారు కానీ బస్సులు ఎందుకు మరమ్మత్తులు చేయలేదని స్థానికులు ప్రశ్నించారు. బళ్లారి నుంచి కణేకల్లుకు వెళ్తున్న ప్రయాణికులు టికెట్ డబ్బులు వాపస్ ఇవ్వాలని కోరగా సిబ్బంది ఇవ్వలేదని కణేకల్లుకు వెళ్లే బస్సు వచ్చేంత వరకు ప్రయాణికులు ఆగక తప్పలేదని మహిళలు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు తేలికపాటి చినుకులకు బస్సు వచ్చే వరకు ఎదురు చూడటం తప్పలేదన్నారు. కళ్యాణదుర్గం డిపో నుంచి వచ్చే బస్సులు కణేకల్లు మీదుగా కళ్యాణదుర్గం బళ్లారిలకు తిప్పాలని వారు కోరారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బళ్లారి, కళ్యాణదుర్గం బస్సులు,కణేకల్ గ్రామానికి వచ్చి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేశారు.

విలేకరి కుటుంబానికి రక్షణ కల్పించాలి

బొమ్మనహాళ్, జులై 24 ప్రభాత వార్త : మండల పరిధిలోని ఉద్దేహాళ్ గ్రామంలోనివానం ఉండే విలేకరి వెంకటేష్ కుటుంబానికి రక్షణ కల్పించాలని సోమవారం తహశీల్దారు శ్రీనివాసులుకు పాత్రికేయులు వినతిపత్రం అందించారు. ఉద్దేహాల్ గ్రామంలో శనివారం కాంపౌండ్ వాల్, బంకులు తొలగించడంపై ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా ఏకపక్ష నిర్ణయంతో వాటిని తొలగించడానికి, వాటికి సహకరించిన వారికపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం అందించారు. ఆక్రమణల్లో ఉంటే నోటీసులుజారీ చేసి చట్టపరమైన చర్యలతో తొలగించి ఉంటే ఎలాంటి అభ్యంతరం ఉండేది కాదని పాత్రికేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు ఓబులేసు, జాకీర్ హుస్సేన్, వెంకటేషులు, హనుమంతు, మహేష్ పాల్గొన్నారు.

తహశీల్దారుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

జాషువా 52వ వర్ధంతి వేడుకలు

కళ్యాణదుర్గం, జులై 24 ప్రభాతవార్త : నవయుగ చక్రవర్తి, కవికోకిల గుర్రం, జాషువా వర్ధంతి ఆయన రచనలు సమాజ చైతన్య స్ఫూర్తి దాతలు, ఆయన 52వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించి సమకాలిన సమాజ హితం కోసం, మూఢనమ్మకాలు, రుగ్మతలు పోవడానికి నవయుగ చక్రవర్తిగా కవి కోకిలగా పేరొందిన గుర్రం, జాషువా రచన సేవలు అజరామృతమణి కొనియాడారు. రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్‌చౌదరి, జర్నలిస్టు లింగప్రసాద్, జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవ అధ్యక్షులు చల్లా రాజశేఖర్‌చౌదరి, ఓబుళరాజు, కిరన్‌చౌదరి, రోజ్లీ రాజేష్, దిశ ప్రొటెక్షన్ కౌన్సిల్ జిల్లా కార్యదర్శి సెలిన చౌదరి, టీచర్ ప్రెస్కిల్లా బాబా, మున్సిపల్ శానిటరీ ఇన్స్‌పెక్టర్ హరిజోసెఫ్ కిశోర్ తదితరులు శ్రాద్ధాంజలి అర్పించారు.

మాట్లాడుతున్న దృశ్యం

జాషువా చిత్రపటం

స్పందన అర్జీలు ఇచ్చేందుకు ఎగబడిన అర్జీదారులు

-చిలమత్తూరులో డివిజన్ స్థాయి స్పందనకు క్యూ కట్టిన జనం

-భూ సమస్యలు, ఇంటి నిర్మాణ సమస్యలపైనే అధిక సంఖ్యలో అర్జీలు

ఫిర్యాదులు అందచేస్తున్న ప్రజలు

చిలమత్తూరు, జూలై 24 ప్రభాత వార్త చిలమత్తూరు మండల కేంద్రం ఆర్‌బికె కేంద్రం వద్ద సోమవారం నిర్వహించిన డివిజన్ స్థాయి స్పందనలో అధిక సంఖ్యలో అర్జీదారులు తమ అర్జీలను ఇచ్చేందుకు పోటీ పడ్డారు. మండలంలో రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో భూ సంబంధిత అర్జీలు ఎక్కువగా వచ్చాయి. డి పట్టా భూములు కొనుగోలు, తమ భూములను మరొకరు 1బిలో ఎక్కించుకున్నారన్న సమస్యలు, ఇంటి నిర్మాణం, ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, పంట నష్టపరిహారంపై ఎక్కువ మంది అర్జీలు ఇచ్చారు. ఉదయం 9.30గంటలకే వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులు స్పందన కార్యక్రమంకు హాజరుకాగా 10గంటలనుండి అర్జీదారుల సంఖ్య అధికమైంది. డివిజన్ స్థాయి స్పందన కావడంతో చిలమత్తూరు, లేపాక్షి, హిందూపురం నుండే కాకుండా గోరంట్ల, పరిగి, సోమందేపల్లి మండలాల నుండి కూడా అర్జీదారులు పాల్గొన్నారు. మధ్యాహ్నం స్పందన ముగిసినట్లు సబ్ కలెక్టర్ కార్తీక్ వెల్లడించినప్పటికి క్యూ తగ్గలేదు. స్పందన నుండి ప్రయాణమైన సబ్ కలెక్టర్‌కు అర్జీలు ఇచ్చేందుకు ప్రజలు పోటీపడ్డారు. వాటిని స్వీకరించిన సబ్ కలెక్టర్ సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. టేకులోడులో భూములపై స్పష్టత ఇవ్వమని కోరిన రైతులు ఫిర్యాదు చేస్తూ గత రెండేళ్ల క్రితం సెబ్ పేరుతో 880 ఎకరాల భూమిని తీసుకుంటామని సర్వే చేశారు, గ్రామ సభ పెట్టారు, గ్రామసభలో ఎకరం 25 లక్షల నష్టపరిహారం ఇస్తామని తెల్చారు. కాని ఇప్పటివరకు ఎలాంటి ఉలుకుపలుకులేదని తాము సాగు చేసుకోవాలన్న నీటి బోర్లువేసి అభివృద్ధిచేసుకుందామన్న అధికారులు అలాంటివి చేయవద్దని అంటున్నారని ఇంతకి ఆ భూములు తీసుకుంటారా లేదా స్పష్టం చేయాలని సబ్ కలెక్టర్‌ను రైతులుకోరారు. ప్రభుత్వానికి భూములుఅవసరమైతే నోటిఫి కేషన్ వదులుతారని, ఇప్పటి వరకు నోటిఫికేషన్ రాలేదంటే ప్రభుత్వానికి భూమి అవసరంలేదని అర్థమని స్పష్టంచేశారు. దీంతో టేకులోడులో ఇప్పటి లో భూములు తీసుకునేదిలేనట్లు స్పష్టం చేశారు. కోడూరులో ఆసుపత్రి ఏర్పాటుకు ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ గది ఇవ్వాలని వినతి అందించారు.

పంచాయతీ కార్యదర్శిపై ఫిర్యాదు : గతంలో పలగలపల్లిలో వెల్ఫేర్ అసిస్టెంట్‌గా పనిచేసే మహిళ ఉద్యోగి ఈ నెల 5న కొత్తచెరువు మండలానికి బదిలీ పెట్టుకుంది. ఇందులో భాగంగా 6వతేదీన అడ్మిట్ అయింది. అయితే ఎల్‌పిసి సర్టిఫికెట్ కార్యదర్శి ఇవ్వవల్సి వుండగా ఇవ్వకుండా 15 రోజులుగా సతాయిస్తున్నాడని సబ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. దీనిపై సబ్ కలెక్టర్ సీరియస్ అయ్యారు. ఎవరా కార్యదర్శి ఇక్కడున్నాడా ఎందుకు స్పందనకు రాలేదు ఈ ఉద్యోగి సమస్యపై వివరణ ఇవ్వండి సరైన సమాధానం ఇవ్వకుంటే సస్పెండ్ చేస్తాం జాగ్రత్త అని ఎంపిడిఓ రామ్‌కుమార్‌ను ఆదేశించారు. కార్యదర్శి రామ్లానాయక్‌ని వివరణ కోరగా పిర్యాదు చేసిన వెంటనే సర్టిఫికెట్‌ను ఇచ్చేసినట్లు తెలిపారు.

ఆరోపణలు వద్దు నిరూపించు...

- మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ - కాలవ నీకు బహిరంగ సవాల్ - నీవు సంస్కార హీనుడివి - నాపై ఆరోపణలు నిరూపించు - ప్రమాణంకు నేను సిద్ధం

సమావవేశంలో మాట్లాడుతున్న మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్

డి. హిరేహాళ్ జులై 24 ప్రభాతవార్త : నిరాధారమైన ఆరోపణలు చేస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నేను చేసిన దందాలు నిరూపించాలని రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ సవాల్ విసరారు. సోమవారం ఆయన డి.హిరేహాళ్ మండల కేంద్రంలో దివంగత కాంగ్రెస్ నాయకులు ఇబ్రహీంసాబ్ స్వగృహంలో వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి, సచివాలయాల కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి ఆ పార్టీ శ్రేణులతో కలసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మీరు చేసిన ఆరోపణల్లో నిజం లేదని నేను మురడి ఆంజనేయస్వామి ఆలయంలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నాను నీవు ప్రమాణంకు సిద్మమా అని ఆయన నిలదీశారు. గిరజనుడైన నేను మార్కెయార్డ్ ఛైర్మెన్ కావడం జీర్ణించుకోలేని కాలవ నాపై నిందలు వేయడం నీకు తగదని నీవు మంత్రిగా పని చేసిన రోజుల్లో వాల్మీకులు, ఎస్సీ, ఎస్టీ ల గురించి ఏనాడైనా ఆలోచించావా, దగ్గరికి తీశావా, న్యాయం చేశావా మానాయకుడు కాపు రామచంద్రారెడ్డి నాకు ఈ అవకాశం కల్పించారని నీవు ఒక బీసీ అయివుండి అందరిని దూరం పెట్టావని ఆయన ఆరోపించారు. గత వారంలో నాగలాపురం–చెరోలపల్లి గ్రామాల మధ్య నాగలింగేశ్వరస్వామి ఆలయంలో గిజనుడు అన్న సంస్కారం లేకుండా మాట్లాడడం నీకు ఎంతవరకు సమంజసమని మా పార్టీ, మా నాయకుడు, మా తల్లిదండ్రులు నాకు సంస్కారం రేర్పారని అది నేను పాటిస్తున్నాని ఇది నీవు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. ఇసుక, మట్టి దోపిడీ చేసినట్లు నీవు చిత్రీకరించడం హేమమైనదని నీ పాలనలో ఇసుక దోపిడీపై మీ రెండు పత్రికల్లో పుంకాలు పుంకాలుగా కథనాలు చ్ఛాయని నాపై ఆరోపించడం నీకు సిగ్గులేదా అంటు గతంలో ఈనాడు, ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనాలను విలేకరులకు ఆయన చూపారు. అన్ని రకాల దందాలు టిడిపి ప్రభుత్వ హయాంలో నీ మంత్రి పాలనలో నీ చంచాగాళ్ళు ఇసుక ఇతర వనరుల దోపిడీకి పాల్పడ్డారని అది విస్మరించి నాపై ఆరోపణలు చేయడం ఆశ్యాస్పదంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో సర్పంచిలు మల్లికార్జున, శ్రీనివాసురెడ్డి, రుద్రేష్, ఉపసర్పంచి కరిడి మల్లికార్జున, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షుడు సురేష్‌యాదవ్, నాయకులు పాటిల్ సందీప్‌రెడ్డి, సింగాడి మంజునాథ, బోయ ఎరిస్వామి, బోయ నాగరాజు, బోయ సురేష్, నాగయ్య, శివారెడ్డి, ఖాశింపీరా, హనుమంతరెడ్డి, గవిశిద్ధ, శంకరప్ప, తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు

అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చిలమత్తూరు, జూలై 24 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో సోమవారం అయ్యంకి వెంకట రమణయ్య 133వ జయంతి వేడుకలను గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయ అధికారి మల్లికార్జున మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణయ్య గ్రంథాలయ ఉద్యమకారుడని, ఆయుర్వేదంలో ప్రకృతి వైద్యంలో సిద్ధహస్తులన్నారు. అదేవిధంగా పత్రికా సంపాదకునిగా గ్రంథాలయ సర్వస్వం అనే పత్రికను నిర్వహించారన్నారు. ఆయన గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతం విశేష కృషి చేశారని, గ్రంథాలయ పితామహునిగా పేరుగాంచారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ప్రజాసంఘాల ర్యాలీ

నిరసన తెలుపుతున్న దృశ్యం

హిందూపురం టౌన్, జూలై 24 ప్రభాతవార్త : మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలను నిరసిస్తూ సోమవారం హిందూపురం పట్టణంలో ప్రజాసంఘాలు ర్యాలీ నిర్వహించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్‌లో శాంతిభద్రతలను నెలకొల్పాలని చర్చిల ధ్వంసం, మహిళలపై జరుగుతున్న దాడులను ఆపాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్, ఆలిండియా క్రిస్టియన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్, ప్రజాసంఘాల వారు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన వైసిపి నాయకురాలు

మంత్రి పెద్దిరెడ్డికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న మధుమతి

హిందూపురం టౌన్, జూలై 24 ప్రభాతవార్త : కుప్పం పర్యటనలో వున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని హిందూపురం వైకాపా నాయకురాలు చౌళూరు మధుమతి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా మంత్రితో హిందూపురం రాజకీయాలపై చర్చించి మంత్రి నుండి స్పష్టమైన హామీ, సూచనలు తీసుకున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి.

వైఎస్ఆర్ బీమా సాయం అందజేత

హిందూపురం టౌన్, జూలై 24 ప్రభాతవార్త

హిందూపురం మున్సిపల్ పరిధిలోని అరవిందనగర్ సచివాలయం సరిధిలో నాగార్జున అనే 24 ఏళ్ల యువకుడు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆదివారం మృతి చెందాడు. దీంతో వైసిపి బీమా తక్షణ సాయం కింద ఆ వార్డు కౌన్సిలర్ జయరాములు 10 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కుటుంబసభ్యులకు అందచేశారు.

వైఎస్ఆర్ బీమా పథకం కింద సాయం అందచేస్తున్న కౌన్సిలర్

స్థల వివాదంతో వైసిపికి సంబంధం లేదు

-వైసిపి ఇన్‌చార్జ్ దీపికావేణు

హిందూపురం, జూలై 24 ప్రభాతవార్త : పట్టణంలోని శ్రీసత్యనారాయణపేటలో ఓ స్థలం విషయంలో దేవాదాయశాఖకు, ఒక వైసిపి నాయకునికి మధ్య జరుగుతున్న వివాదంలో వైసిపి పార్టీకి ఎలాంటి సబంధంలేదని ఆ పార్టీ హిందూపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపికావేణు స్పష్టం చేశారు. సోమవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేశారు. శ్రీఅనంతపద్మనాభస్వామి దేవాలయానికి శతాబ్దకాలం క్రితం వైద్యం నానెప్ప ఇచ్చిన స్థలాన్ని చిలమత్తూరు వైసిపి ఎంపిపి స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని దేవాదాయశాఖ ఇఓ ఆరోపించగా ఆ భూమి పట్టా భూమి అని ఎంపిపి పురుషోత్తంరెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి బదులు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఈ వివాదంతో పార్టీకి ఎలాంటి సంబంధంలేదని ఆ పార్టీ ఇన్‌చార్జ్ చెప్పాల్సి వచ్చింది. ఈ స్థలం ఎవరిదని నిజనిజాలు తేల్చుకునేందుకు న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచించారు. తీర్పు వచ్చేంతవరకు ఎవరూ ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు చేయరాదని సూచించారు. ప్రజలను తప్పుదోడ పట్టించే విధంగా కొందరు దుష్ప్రచారం చేయడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో వైసిపి పార్టీకి చెడ్డ పేరు తెచ్చేలా ఎవరైనా ప్రయత్నాలు చేస్తూ హిందూపురం ప్రాంత ప్రజల శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేలా చర్యలకు పాల్పడుతూ భూ కబ్జాలు, రౌడీయిజం, దౌర్జన్యాలకు దిగితే సహించేదిలేదని హెచ్చరించారు. ఎక్కడైనా ఇలాంటి సంఘటనలు జరిగితే బాధితులు ధైర్యంగా అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. అక్కడ న్యాయం జరగలేదని బావిస్తే నేరుగా తనను సంప్రదించాలని కోరారు.

నిందితులను త్వరలోనే పట్టుకుంటాం

-ఆర్బన్ సిఐ హామీ

సిఐతో మాట్లాడుతున్న వేణురెడ్డి

మీడియాతో బాధితుడు గుప్తా

హిందూపురం, జూలై 24 ప్రభాతవార్త : ఈ నెల 15వతేదీన హిందూపురం అప్‌గ్రేడ్ పోలీసుస్టేషన్ పరిధిలోని అప్పలకుంట గేటు వద్ద వున్న స్థలంలో కొందరు రాత్రివేళ చొరబడి దౌర్జన్యానికి దిగిన సంఘటనలో పరారీలో వున్న నిందితులను త్వరలోనే పట్టుకుంటామని సిఐ కృష్ణారెడ్డి హామి ఇచ్చారు. సోమవారం సాయంత్రం ఘటనా స్థలానికి వైసిపి ఇన్‌చార్జ్ భర్త వేణురెడ్డి వెళ్లి బాధితుడు తాత జయప్రకాష్‌గుప్తాతో మాట్లాడారు. అక్కడికి వచ్చిన సిఐతో వేణురెడ్డి మాట్లాడుతూ ఘటన జరిగి వారం రోజులైనందున వెంటనే కారకులను పట్టుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సిఐ మీడియాతో మాట్లాడుతూ ఈ కేసులో నిందితులుగా కొట్నూరు కృష్ణారెడ్డి, రామగిరి సూరి తదితరులు వున్నారని చెప్పారు. వారిద్దరు పరారీలో వున్నారని త్వరలోనే అరెస్ట్ చేస్తామన్నారు. బాధితుడు జయప్రకాష్‌గుప్తా మీడియాతో మాట్లాడుతూ దౌర్జన్య సంఘటన తెలిసిన వెంటనే వైసిపి నాయకులు వేణురెడ్డి తమ నివాసానికి వచ్చి మాట్లాడారని చెప్పారు. ఇప్పుడు మరో మారు తమతో మాట్లాడి న్యాయం చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా వుందన్నారు. వెంటనే నిందితులను పోలీసులు పట్టుకోవాలని కోరడం జరిగిందన్నారు.

హిందూపురంలో గంజాయి కలకలం - 8 మంది అరెస్ట్

గంజాయి స్వాధీనం చేసుకుని అరెస్ట్ చూపుతున్న పోలీసులు

హిందూపురం టౌన్, జూలై 24 ప్రభాతవార్త : హిందూపురంలో గంజాయి కలకలం రేపింది. హిందూపురం రెండవ పట్టణ పోలీసులు, అప్‌గ్రేడ్ పోలీసులు వేర్వేరుగా దాడులు నిర్వహించి గంజాయి సరఫరా చేస్తున్న 8 మందిని అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 8900 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు హిందూపురంకు చెందిన కళ్యాణ్‌కుమార్, సోమేష్, నాగార్జున, అనిల్‌కుమార్, తిరుమలేష్, పుటాగుల్లకు చెందిన సోమశేఖర్, మడకశిరకు చెందిన సురేష్‌లను రెండవ పట్టణ పోలీసులు అదుపులోకి తీసుకుని 8400 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా అప్‌గ్రేడ్ పోలీసులు ఒడిశా రాష్ట్రానికి చెందిన నిలాంచల్‌ప్రధాని అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 1500 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులు 7 మంది స్నేహితులు వీరు మద్యానికి బానిసై జులాయిగా తిరిగేవారు. వీరిలో నరేష్ తరుచూ గంజాయి కొని సేవించడంతో పాటు విక్రయించేవాడు. నరేష్ విశాఖపట్టణానికి వెళ్లి అక్కడ అర్జున్ అనే వ్యక్తి వద్ద గంజాయి కొనుగోలు చేసి హిందూపురంలో విక్రయించేవాడు. తరుచూ నరేష్‌తో పాటు సోమేష్ విశాఖపట్టణానికి రైలులో వెళ్లి గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఇక్కడ స్నేహితులకు విక్రయించేవాడు. ఈ క్రమంలో ఆదివారం కళ్యాణ్‌కుమార్, సోమేష్‌కుమార్ మిగిలిన నిందితులైన స్నేహితులకు విక్రయిస్తుండగా సిఐ శ్రీనివాసులు, ఎస్‌ఐలు భాస్కర్, ప్రసాద్, రాజు, తహశీల్దార్ హసీనాసుల్తానా, సెబ్ సిఐ స్వర్ణలతతో కలిసి దాడులు నిర్వహించి ఆటోనగర్ వద్ద 7 మందిని సోమవారం అరెస్ట్ చేశారు. అదేవిధంగా అప్‌గ్రేడ్ సిఐ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఒడిశాకు చెందిన నిలాంచల్‌ను గొల్లాపురం వద్ద అరెస్ట్ చేసి అతని వద్ద నుండి గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి విక్రయాల్లో కొందరి పాత్ర వుందని వారిని త్వరలో పట్టుకుంటామని పోలీసులు తెలిపారు.

మోహర్రం పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

- పీర్ల చావిళ్ల నిర్వాహకులతో సమావేశంలో యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

పీర్ల చావిళ్ల నిర్వాహకులకు సూచనలిస్తున్న యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి

ఉరవకొండ, జూలై 24 ప్రభాతవార్త : మోహర్రం పండుగ వేడుకలను అందరూ ఐకమత్యంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్ఐ టి.పి.వెంకట స్వామి సూచించారు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో సోమవారం సాయంత్రం మండలంలోని పీర్ల చావిళ్ల నిర్వాహకులు, కమిటీల పెద్దలతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ముఖ్యంగా చిన సరిగెత్తు, పెదసరిగెత్తు, పానకాల సమయంలో పీర్లను దర్శించుకోవడానికి, చక్కెర తులాబారాలు, మొక్కులు చెల్లించుకోవడానికి చావిళ్ల వద్దకు భక్తులు పెద్దఎత్తున వస్తారని అలాంటి సమయంలో ఎక్కడా వివాదాలకు తావులేకుండా చూసుకోవాలన్నారు. పీర్ల ఊరేగింపులోనే ఇతరులను రెచ్చగొట్టేలా ఎవరూ నడుచుకోకుండా చూసుకోవాలన్నారు. పీర్లు జలధికి వెళ్లేంతవరకు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా, శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా నడుచుకోవాలన్నారు. ఎక్కడైనా ఏదైనా సమస్యలు ఉంటే ముందే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైంది

- నియోజకవర్గ మహిళాద్యాక్షురాలు బండి భారతి

మినీ మేనిఫెస్టో కర పత్రాలను పంపిణి చేస్తున్న దృశ్యం

రాయదుర్గం, జూలై 24, ప్రభాతవార్త: వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని నియోజకవర్గ మహిళాధ్యక్షురాలు బండి భారతి ఆరోపించారు. మండల పరిధిలోని డి.కొండాపురం గ్రామంలో సోమవారం మహాశక్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. జగన్ పాలనలో మహిళలకు జరుగుతున్న అన్యాయాల గురించి వివరించారు. టీడీపీ మీని మేనిఫెస్టో కర పత్రాలను ఇంటింటికి పంపిణి చేశారు. తెలుగుదేశం పాలనలో నారా చంద్రబాబు నాయుడు మహిళల రక్షణకు పేద్ద పీట వేశారని గుర్తు చేశారు. పోదుపు సంఘాల మహిళలకు అన్ని విధాల అదుకోన్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. జగన్ తన పాదయాత్ర లో 45 ఏళ్లకె పింఛన్ ఇస్తానని మాయమాటలతో మహిళలను దారుణంగా మోసం చేశాడన్నారు. రాబోయే ఎన్నికల్లో మహిళలు అంతా ఏకమై జగన్‌ను చిత్తు చిత్తుగా ఒడిస్తామని ఈ సందర్భంగా బండి భారతి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కురబ హనుమంతు, పట్టణ అధ్యక్షులు పసుపులేటి నాగరాజు, రాష్ట్ర మహిళ కార్యనిర్వహక కార్యదర్శి, మాజీ సర్పంచ్ రామ్మూర్తి, క్లస్టర్ ఇంచార్జ్ గోల్ల నాగరాజు, గోల్ల తిమ్మారెడ్డి, హనుమంతు, కౌన్సిలర్లు, బుళ్లారి జ్యోతి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముదిగల్లు జ్యోతి, సుమలత, యాలపుల సుశీల, బీసీ సెల్ అధ్యక్షులు పూజారి తిప్పయ్య, నాయకులు తిప్పేస్వామి, కెడిమి తిప్పేస్వామి, ప్రహ్లాద, యువత బట్టి తిప్పేస్వామి, దాసరి సత్తి తదితరులు పాల్గొన్నారు.

నూతిమడుగు శ్రీచైతన్య స్కూల్‌లో ఘనంగా రెడ్ డే వేడుకలు

రెడ్ డే వేడుకల దృశ్యం

కంబదూరు, జూలై 24, ప్రభాత వార్త: మండలంలోని నూతిమడుగు గ్రామంలో ఉన్న శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు రెడ్ డే వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గోవర్ధన్ మాట్లాడుతూ రెడ్ కల్లర్ యేక్క ప్రాముఖ్యతను(బ్లడ్, హార్ట్, రోజ్, బీట్ రూట్) వంటి వాటి ఉపయోగాలు, ఆవశ్యకత గుర్చిఇ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు విరివిగా విచ్చేసి విజయవంతం చేసినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు.

వివాహితపై కామంధ ఖాకీ అత్యాచారయత్నం

- కంబదూరు పోలీస్ స్టేషన్‌లో చోటు చేసుకున్న ఘటన

- అలస్యంగా వెలుగులోకి వచ్చినవైనం

- 100 డైల్ ఆధారంగా విచారణ చేపట్టిన ఉన్నత అధికారులు

కంబదూరు, జూలై 24, ప్రభాతవార్త: ఓ వివాహితపై కామంద ఖాకీ (హోమ్ గార్డ్) పోలీసు అత్యాచారయత్నానికి పాల్పడిన ఘటన కంబదూరు మండలంలో సోమవారం ఆలస్యంగా వులుగులోకి వచ్చింది. వివారాల్లోకి వెలితే మండలంలోని ఒక గ్రామానికి చెందిన వివాహిత మహిళ పలు కారణాల వల్ల ఇంటి నుంచి నెల 9వ తేదిన అదృశ్యం అయినట్లు తల్లి దండ్రులు, బందువులు కంబదేరు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చుశారు. అయితే ఆ కేసు విషయంలో విచారణ చేపట్టిన పోలీసులు ఆమే బెంగళూరులో ఉన్నట్లు గుర్తించారు. తరువాత ఆమె నెంబర్‌కు ఫోన్‌చేయగా కంబదూరు పోలీస్ స్టేషన్‌కు వస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు శనివారం రోజున వివాహిత మధ్యాహ్నం 4 గంటల సమయంలో పోలీస్ స్టేషన్ హాజరైంది. ఆమె పోలీస్ స్టేషన్ వచ్చిన సమయంలో అక్కడ ఎస్ఐ, హోమ్ గార్డ్ ఉన్నట్లు తెలుస్తుంది. ఆ హోమ్ గార్డ్ స్టేషన్ ఎవరులేని సమయాన్ని అసరాగా తీసుకొని వివాహితపై చేయి వేసి అత్యాచారయత్నానికి పాల్పడంటంతో ఆమె గట్టిగా కేకలు వేడుకుంటూ ఎస్ఐకు పిర్యాదు చేసింది. అనంతరం తల్లి దండ్రులు స్టేషన్ వద్దకు రాగానే జరిగిన సంఘటనను వారికి తెలియజేస్తూ కన్నీరు పేట్టుకున్నట్లు సమాచారం. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు 100 ట్రోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి జరిగిన సంఘటనపై పిర్యాదు చేశారు. ఒక మహిళకు స్టేషన్‌లోనే రక్షణ లేకపోతే ఎక్కడ రక్షణ ఉంటుందని వివాహిత తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. 100 డైల్ పిర్యాదు ప్రకారం డిఎస్పి, సిఐ ఉన్నత అధికారులు విచారణ చేపట్టి ఆ అఘాయిత్యానికి పాల్పడ్డ హోమ్ గార్డ్‌ను విధుల నుంచి తొలగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కపాడాల్సిన పోలీసులే ఇలా కీచకంగా ప్రవర్తించడంపై పలువురు మండిపడుతున్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి రూ.30వేలు విరాళం

విరాళం అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 24 ప్రభాతవార్త : కళ్యాణదుర్గంలోని విశ్రాంత భవనంలో సోమవారం విశ్రాంత ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఎంఈఓ గౌరిశంకర్ రూ.10వేలు, రిటైర్డ్ స్కూల్ అసిస్టెంట్ గంగాధర శెట్టి రూ.10వేలు, రిటైర్డ్‌ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి రూ.10వేలు విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి మౌలిక సదుపాయాల కల్పనకు విరాళంగా అందజేశారు.

ఈసిగా భాధ్యతలు తీసుకొన్న అవినాష్

బ్రహ్మసముద్రం జూలై 24 ప్రభాతవార్త, : మండల ఉపాధిహామి ఈసీగా సోమవారం అవినాష్ భాధ్యతలు చేపట్టారు. ఈసీగావున్న జయప్రకాష్‌కు ఏపీఓగా అదనపు భాధ్యతలు అప్పగించడంతో టీఏగా వున్న అవినాష్‌కు అదనపు భాధ్యతగా ఈసీగా పదవీభాధ్యతలు అప్పగించారు.

స్వచ్ఛసర్వేక్షన్ గ్రామీణ పోస్టర్ల ఆవిష్కరణ

పోష్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుట్టపర్తిరూరల్, జులై 24, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి కలెక్టరేట్ నందు శ్రీసత్యసాయిజిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ-2023 పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం నందు డిఆర్ఓ కొండయ్య, పుట్టపర్తి ఆర్‌డిఓ భాగ్యరేఖ, డిపిఓ విజయ్‌కుమార్, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, నోడల్ అధికారి శివరామిరెడ్డి తదితరులతో కలసి పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.

పర్యావరణ పరిరక్షణకు విద్యార్థులు నడుంబిగించాలి

సమావేశంలో మాట్లాడుతున్న గ్రీన్ భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకర్‌నారాయణ

శ్రీసత్యసాయి జిల్లా (వైద్యం), జులై 24, ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించడంలో విద్యార్థులు నడుంబిగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గ్రీన్ భారత్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శంకర్‌నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలో ఆదర్శపాఠశాల యందు విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు మండల విద్యాధికారి ప్రసాద్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్‌బాబు, గ్రీన్ భారత్ ఎడ్యుకేషన్ వెంకటరత్నం, లక్ష్మీనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మరో హరిత విప్లవం తీసుకురావాలన్న లక్ష్యంతో గ్రామీణ ప్రాంతాల్లో విలేజ్ గ్రీన్ బెల్ట్ ఏర్పాటుకు సన్నద్ధమౌతున్నామని, ఇంటింటికి చెట్టు ఊరంత పచ్చదనం అనే కార్యక్రమంతో ముందుకెళుతున్నామన్నారు. సమస్త జీవరాజులకు ప్రాణవాయువు అందించు చెట్లను కాపాడడం, గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు, సంస్థ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలో అర్మీ ఆఫ్ గ్రీన్ భారత్ ద్వారా చెట్లు నరకడం నిషేధించడం జరుగుతుందని, అడవులకు నిప్పు పెట్టకుండా కాపాడటం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎవరెవరికి ఎన్ని మొక్కలు కావాలన్న డేటాను సేకరించారు.

కంప్యూటర్ టీచర్లుగా అవకాశం కల్పించండి

నాగరాజుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

కొత్తచెరువు,జులై 24, ప్రభాతవార్త

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హైస్కూల్ విద్యార్థులకు కంప్యూటర్ విద్యకు ప్రధాన్యత కల్పిస్తూ కంప్యూటర్ టీచర్ ఏర్పాటుకు సన్నద్ధమైందని, గత కాంగ్రెస్ ప్రభుత్వంలో కంప్యూటర్ టీచర్‌లుగా బోధనేతర పనులు చేస్తూ సుదీర్ఘ అనుభవం ఉన్న తమకు కంప్యూటర్ టీచర్లుగా అవకాశం కల్పించాలని సోమవారం స్పందన కార్యక్రమం నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు, జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షికి వినతిపత్రం సమర్పించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అప్పటి ముఖ్యమంత్రి దింగత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించాలని 2008 నుండి 2013 వరకు దాదాపు 6 సంవత్సరాలు ఐసిటి ప్రాజెక్టు ఎడ్యుకేషన్ ద్వారా కంప్యూటర్ టీచర్లకు రూ.5 వేల జీతంలో అప్పుడు విధుల్లోకి తీసుకోవడం జరిగిందన్నారు. కానీ అప్పుడు రూ.2672ల జీతంతో పనిచేయడం జరిగిందన్నారు. అయితే దివంగత నేత రాజశేఖర్ రెడ్డి మరణానంతరం తమ పోస్టులను తొలగించారని, ఇప్పుడు రాష్ట్రముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ విద్యకు ప్రాధాన్యతనిస్తూ తిరిగి కంప్యూటర్ టీచర్లను ఏర్పాటు చేయుటకు అనుమతలు జారీ చేయడంతో ఐదు సంవత్సరాల అనుభవం ఉన్న తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వై.ప్రకాష్ రెడ్డి, సి.నరేందర్ రెడ్డి, డి.నారాయణస్వామి, కె.నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా మొహరం వేడుకలు నిర్వహించాలి

- హిందూ ముస్లిం కలసి మెలసి మొహోరం వేడుకలు ప్రశాంతంగా నిర్వహించాలి - సిఐ సుబ్బరాయుడు

మాట్లాడుతున్న సిఐ

గోరంట్ల.జూలై 24,ప్రభాతవార్త: మొహోరం వేడుకలను పురష్కరించు ఓని జిల్లా ఎస్పి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పరిధిలో జరిగే మొహోరం పండుగను హిందూ ముస్లింలందరూ కలసి కట్టుగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఈ వేడుకలు నిర్వహించాలని సిఐ సుబ్బరాయుడు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మొహోరం వేడుకలను ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, మద్యం తాగి ఘర్షణలు జరగకుండా వేడుకలు నిర్వహించాలని, స్థానిక పోలీస్ స్టేషన్‌లో పర్మిషన్ తీసుకోవాలని, అలా కాకుండా ఏమైన గోడవలు జరిగితే కఠిన చర్యలు తప్పవని సిఐ తెలిపారు.

మాజీ సింగల్ విండో డైరెక్టర్‌ను పరామర్శించిన టీడీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు

పరామర్శిస్తున్న దృశ్యం

గోరంట్ల.జూలై 24,ప్రభాతవార్త:

గోరంట్ల మాజీ కో ఆప్షన్ సభ్యులు,టీడీపీ జిల్లా మైనార్టీ సహాయ కార్యదర్శి అజ్మతుల్లా తండ్రి మాజి సింగల్ విండో డైరెక్టర్ రహంతుల్లా అనారోగ్యంకు గురై చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న టీడీపీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్ వలి గోరంట్లలోని అజ్మతుల్లా ఇంటికి వెళ్లి ధైర్యంగా ఉండాలని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాబు, అన్వర్ బాషా, రిజ్వాన్, అలీ ఖాన్ పాల్గొన్నారు.

మామిళ్లపల్లిలో మహాశక్తి చైతన్య యాత్ర

కనగానపల్లి, జులై 24 ప్రభాతవార్త

మండలంలోని మామిళ్లపల్లి గ్రామంలో సోమవారం మండల టిడిపి నాయకుల ఆధ్వర్యంలో మహాశక్తి చైతన్య యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళలకు 19 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాలలోపు ఉన్న మహళలకు పెన్షన్ సౌకర్యం అలాగే మినీ మేనిఫెస్టో అమలుకు తెలుగుదేశం ప్రభుత్వం హామీగా ఉటుందని అలాగే 2024లో ఎన్నికల్లో టిడిపి గెలిపించాలని టిడిపి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలకన్వీనర్ యాతం పోతులయ్య, మాజీ సర్పంచులు బిల్లే నారాయణస్వామి, శంకర్‌రెడ్డి, టిడిపి నాయకులు గోసే నాగరాజు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండుమల తిప్పేస్వామిపై ఈరన్న చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారం

- తేదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి

తేదేపా రాష్ట్ర కార్యదర్శి డా.శ్రీనివసమూర్తి

గుడిబండ, జులై 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిపై మాజీ ఎమ్మెల్యే ఈరన్న చేసిన ఆరోపణలు, విమర్శలు పూర్తిగా నిరాధారమైనవని, అసత్యాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. గుండుమల తిప్పేస్వామి తెదేపాలోకి చేర్పినప్పటి నుంచి నేటి వరకు జరిగిన సంఘటనలకు ప్రత్యక్ష సాక్షిగా ఈ విషయాన్ని తెలియజేస్తున్నానని, గుండుమల తిప్పేస్వామి వల్ల తేదేపాలో సీనియర్ నాయకులకు అన్యాయం జరిగిందన్న ఈరన్న విమర్శ పూర్తిగా అవాస్తవమని 2014 స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐదు మండలాల్లోనూ ఎంపిటిసిలు, జడ్పిటిసిలు విజయం సాధించడం వెనుక గుండుమల తిప్పేస్వామి కృషి, మద్దతు, సహకారం మరువలేనిదని అన్నారు. అలాగే 2014 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి ఈరన్న విజయానికి గుండుమల తిప్పేస్వామి సారథ్యం ముఖ్య కారణమని అవన్నీ మరచి మడకశిర నియోజకవర్గం అభివృద్ధికి, తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అహర్నిశలు శాయాశక్తుల కృషి చేస్తున్న గుండుమల తిప్పేస్వామిపై ఆరోపణలు చేయడం మాని నియోజకవర్గంలో అధికార పార్టీ వైఫల్యాలను అవినీతిని ఎండగట్టాలని మాజీ ఎమ్మెల్యే ఈరన్నకు సూచించారు.

రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బందును జయప్రదం చేయండి

- ఐక్య విద్యార్థి సంఘాలు

ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు

ఎస్కేయూ,జూలై 24, ప్రభాతవార్త:

ఎస్కేయూ నందు ఏఐయస్ఏ రాష్ట్ర అధ్యక్షుడు వేమన,యన్ యస్‌యుఐ రాష్ట్ర యూనిదర్సిటీల కన్వీనర్ ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఎత్తివేసి వారు కడుపు కొట్టడం జరిగింది. అంతే కాకుండా విద్యార్థులు తక్కువ ఉన్నారనే సాకు చూపించి ఎస్సీ, ఎస్టీ. బీసి హస్టల్లను మూసివేయడం జరిగిందని, జీవో నెంబర్ 77 తీసుకోని వచ్చి పీజీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్‌సిప్‌లు రాకు ఒడా చేశాడని, యూనివర్శిటీలో ఖీలీగా ఉన్నటువంటి బోధన, బోధనేతర పోస్టులు భర్తి చేయలేదని, ఇంటర్ విద్యార్థులకు ఇంతవరకు పాఠ్య పుస్తకాలు పంపిణి చేయలేదని, హస్టల్‌లో మౌలిక వసతులు కల్పించలేదని, వసతి గృహాలలో ఖాలీగా ఉన్న పోస్టులను భర్తి చేయాలని, పెరిగిన ధరలకు అనుగునంగా మెస్ బిల్లులు పెంచాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్షాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే బంద్‌లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసా యూనివర్శిటీ కార్యదర్శి రాజు నాయక్ మరియు నాయకులు వంశీకృష్ణ, ఎన్ఎస్‌యుఐ నాయకులు శివ, విష్ణుసాయి, ఇన్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు దిశాయాప్,ఫోక్సో చట్టం పై అవగాహన కల్పించిన సిఐ

విద్యార్థులతో మాట్లడుతున్న సిఐ నాగార్జునరెడ్డి

బుక్కరాయ సముద్రం జూలై 24 ప్రభాతవార్త

మండల పరిదిలోని కొర్రపాడు సమీపంలో ఉన్న బాలికల గురు కుల ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం సిఐ నాగార్జునరెడ్డి ఆద్వర్యంలో విద్యార్థులకు దిశాయాఫ్, ఫోక్సో చట్టాలగురించి తెలియజేశారు. వాటితోపాటు రోడ్డుమీద వెల్లేటపుడు తప్పకుండ ట్రాఫిక్ నిబందనలు పాటించాలి. ఈ మద్య తరచు రోడ్డు ప్రమాదాలు జరుగుచున్నాయి, వాటిని నివారించాలంటే తప్పని సరిగ ట్రాఫిక్ నిబందనలు పాటించాలన్నారు. అదేవిదంగ ముఖ్యంగ గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు ఎక్కువగా జరుగుచున్నాయి. బాల్యవివాహాల వల్ల జరిగే అనార్థులగురించి తెలియజేశారు. విద్యార్థులు మంచి చదువులు చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మహిళ పోలీసులు, పాఠశాల ప్రిన్సపాల్, ఉపాద్యాయులు తదితిరులు పాల్గొన్నారు.

స్కూల్ లీడర్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరైన రీజనల్ జాయింట్ డైరెక్టర్ వెంకట కృష్ణరెడ్డి

అనంతపురం న్యూటౌన్, జులై 24 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని టిటిడిసి సెంటర్‌లో జరుగుతున్న స్కూల్ లీడర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌కు కడప రీజనల్ జాయింట్ డైరెక్టర్ వెంకటకృష్ణారెడ్డిని జిల్లా అపుస్మా అధక్ష, కార్యదర్శిలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితర సంఘ సభ్యులు కలిశారు. ఈ సమావేశంలో ఆర్జెడితో అనేక విషయాలపై చర్చించారు. గత మూడు సంవత్సరాల కాలం రెన్యువల్ ఆఫ్ రికగ్నేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్న స్కూల్స్ ఫైల్స్ అన్ని జీవోల ప్రకారం అన్ని డాక్యుమెంట్స్ సరిగా ఉన్నచో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రస్తుత జీవో ప్రకారం ప్రభుత్వం గుర్తింపును 8 సంవత్సరములు ఇవ్వడం జరుగుతు ఒదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అపుస్మా అధ్యక్షులు కుసుమ పుల్లా రెడ్డి, సెక్రెటరీ గాజులచంద్ర, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, నగర అధ్యక్షులు శ్రీనాథ్, ట్రెజరర్ అన్వర్‌బాషా, నార్పల సంజీవరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మధుసూధన్‌రెడ్డి, రవీంద్రనాథ్‌రెడ్డి, అంజనరెడ్డి పాల్గొన్నారు.

అనంత రైతుల కన్నీళ్ల కష్టాలు తీరేనా..

-అనంత ప్రజల రైతుల త్రాగు సాగునీరు అందేనా..- హెచ్‌ఎల్‌సి కెనాల్ ఆధునీకరణ చేయరా..? - వైసీపీ ప్రభుత్వాన్ని ప్రశ్నించిన జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య

మాట్లాడుతున్న జనసేన పార్టీ నాయకులు

అనంతపురం అర్బన్, జులై 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వెన్నుముఖ అయిన హెచ్‌ఎల్‌సి కెనాల్ 73 ఏళ్లుగా అనంతపురం జిల్లా ప్రజానీకానికి త్రాగునీరు అందిస్తున్నా ఆధునికరణ పేరుతో ప్రభుత్వాలు కార్యచరణ ఊసే ఎత్తలేదని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు అందుకే ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సోమవారం హెచ్ ఎల్‌సి కెనాల్ వద్ద మీడి యాతో మాట్లాడుతూ.. కర్ణాటక ప్రభుత్వం కర్ణాటక సరిహద్దు ప్రాంతం వరకు ఆధునీకరణ పనులు పూర్తి చేయగా ఆంధ్రప్రదేశ్‌లోని జగన్‌రెడ్డి ప్రభుత్వ జిల్లాలోని 84 కిలోమీటర్ల కాలవకు ఆధునీకరణ చేపట్ట లేదు. కనీసం దాని ప్రస్తావన కూడా తీసుకురావడం లేదని అనంత ప్రజల రైతాంగం పట్ల ఉదాసీనత ప్రదర్శించడంపై మండిపడ్డారు. రెండు క్షల ఎకరాలకు నీరు అందించే హెచ్‌ఎల్‌సి కాలువ శిథిలావస్థకు చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, ముప్పూరి కృష్ణ, అనంతపురం నగర ఉపాధ్యక్షులు జెక్కి రెడ్డి ఆదినారాయణ, నగర కార్యదర్శి హరీష్‌రాయల్, రాప్తాడు రూరల్ మండలం అధ్యక్షులు రామాంజి, పవనిజం రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సజావుగా ఓటరు వెరిఫికేషన్ చేయాలి.. టీడీపీ నేతలు

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు, అనంతపురం అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి సూచనల మేరకు.. 20వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు అనంతపురం అర్బన్ బూత్ నెంబర్ 239, 240, 241 అండ్ 242లకు సంబంధించి బూత్ లెవెల్ ఆఫీసర్లు కలిసి ప్రశాంత వాతావరణంలో నిష్పక్షపాతంగా సజావుగా ఓటర్ వెరిఫికేషన్లను జరపాలని కోరడమైంది. ఇందులో పాల్గొన్నవారు క్లస్టర్ ఇంచార్జ్ మార్కెట్ మహేష్, యూనిట్ ఇన్‌చార్జ్ డా.పిఎం. లక్ష్మీనారాయణ, తెలుగు యువత నాయకులు బోయ వేణు, తెలుగు యువత అధికార ప్రతినిధి బోయ శంకర్, తెలుగు యువత నాయకులు బోయ సాయి తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న రైతులు ఈకెవైసి చేయించుకోండి

- మండల వ్యవసాయ అధికారి అన్వేషన్‌కుమార్

ఇకెవైసి చేస్తున్న వ్యవసాయ సిబ్బంది

శింగనమల, జులై 24 ప్రభాతవార్త

ఇప్పటి వరకు ఇకెవైసి చేయించుకోకుండా పెండింగ్‌లో ఉన్న రైతులు వెంటనే చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్వేష్‌కుమార్ తెలిపారు. సోమవారం ఆయన వెస్ట్ నర్సాపురం ఎఈఓ అక్కమ్మ, కల్లుమడి నవీన్, ఉల్లికల్లు సంధ్య, బండమీద పల్లి అమరేష్, సలకం చెరువు రాజేశ్వరి, తరిమెల ఆది చేస్తున్న ఈకెవైసిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మంగళవారం కూడా ఈకెవైసి చేస్తామని బుధవారం వరకు ఈకెవైసి చేయించుకోవడానికి అవకాశం ఉంది కావున కచ్చితంగా రైతులందరూ ఈ కెవైసి చేయించుకోవాలని లేక పోతే రైతులకు శాశ్వితంగా పిఎం కిసాన్ మంజూరు కాదన్నారు.

ఘనంగా అయ్యంకి వెంకటరమణ జయంతి వేడుకలు

అయ్యంకి వెంకటరమణయ్య చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

శింగనమల,జులై 24 ప్రభాతవార్త

అయ్యంకి వెంకటరమణయ్య 133వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని శింగనమల గ్రంథాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి జి.కృష్ణ అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రంలో గ్రామ సర్పంచ లక్ష్మినారా యణరెడ్డి, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా మొహరం జరుపుకోండి ఎస్ఐ జనార్దన్

మొహరం నిర్వహణపై అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జనార్దన్

ఆత్మకూరు,జులై 24 ప్రభాతవార్త

మొహరం వేడుకలును గ్రామాలల్లో ప్రశాంతంగా జరుపు కోవాలని ఆత్మకూరు ఎస్ఐ జనార్ధన్ సూచించారు. సోమవారం స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలోని ఆత్మకూరు, సనప, గొరిదిండ్ల, సింగంపల్లి, పి.యాలేరు, ముట్టాల, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీజే సౌండ్‌లు ,డ్రమ్స్ వాడరాదని .పండుగను సాంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని, ఎక్కువగా చెట్లు కొట్టకూడదని, ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంతంగా పీర్ల పండుగను జరుపుకోవాలని ఆయా గ్రామ పెద్దలకు తెలియజేశారు. నిబంధనలును అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏసిఏ సౌత్ జోన్ సీనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ వన్డే క్రికెట్ టోర్నమెంట్ - ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

బి.యోగానంద

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 22,ప్రభాతవార్త: అనంతపురం స్పోర్ట్స్ అకాడమీలో ఏసిఏ సౌత్ జోన్ సీనియర్ వడ్డే ఇంటర్ డిస్ట్రిరక్ట్ టోర్నమెంట్ 2వ రౌండ్ మ్యాచ్‌లు ఏవిఎస్‌లో జరిగాయి. బి గ్రడ్‌లో కడప వరత్సస్ నెల్లూరు జట్లు మద్య మ్యాచ్ జరిగింది. టాప్ గెలచి నెల్లూరు ఫిల్డింగ్ ఎంచు కుంది. కడప 35.4 ఓవర్లలో 10 వికెట్లు నష్టపోయి 119 పరుగులు చేశారు. వంశీ కృష్ణ 24 పరుగులు చేశారు. నెల్లూరు 24.3 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి 120 పరుగులు చేశారు. రేవంత్ రెడ్డి 52 పరుగులు నాటౌట్, అస్విన్ హెబ్బార్ 39 పరుగులు చేశారు. నెల్లూరు జట్లు 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఏజిసి గ్రౌండ్‌లో అనంతపురం వర్సస్ చిత్తూరు జట్ల మద్య మ్యాచ్‌లో టాస్ గెలచి చిత్తూరు బ్యాటింగ్ ఎంచు కుంది. చిత్తూరు 49.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 200 పరుగులు చేశారు. కెవెన్ పృధ్వీ రాజ్ 79, సల్మాన్ 33 పరుగులు చేశారు. బౌలర్లు జి.మల్లికార్జున 3/21, గిరినాథ్ రెడ్డి, ఎస్.కమిల్ 2 వికెట్లు తీశారు. అనంతపురం 37.1 ఓవర్లలో 3 వికెట్ల నష్టపోయి 182(వర్షం కారణంగా టార్గెట్ సవరించబడింది విజేడి పద్ధతి) పరుగులు చేశారు. ఎం,కె. దత్తారెడ్డి 29, బి.యోగానంద 79, ఎం. రాజ కుళ్లాయప్ప 52 పరుగులు నాటౌట్ చేశారు. వై.శివప్రసాద్, హరీష్, రాజ్ కిరణ్, ఎన్ఎస్ వినీల్ కుమార్ మ్యాచ్‌లను వీక్షించారు. మంగళవారం అనంతపురం వర్సస్ కర్నూలు మరియు చిత్తూరు వర్సస్ నెల్లూరు జట్ల మద్య మ్యాచ్‌లు జరుగుతాయి.

టిటిసి అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను తీసుకోండి

అనంతపురం న్యూటౌన్, జులై 24 ప్రభాతవార్త

టిటిసి-2022 ఆగస్టు నెలలో జరిగిన పరీక్షలలో ఉత్తీర్ణులైన డ్రాయింగ్, టైలరింగ్, ఎంబ్రాయిడరీ లోయర్ గ్రేడ్ టెక్నికల్, టీచర్స్ సర్టిఫికెట్లు తీసుకోవాలని జిల్లా విద్యాశ్శాఖ అధికారి ఒక ప్రకటన ద్వారా వారికి సూచించారు. సర్టిఫికెట్లు జిల్లా విద్యాశాఖ కార్యాలయం, కమలానగర్‌లో ఉన్నట్లు సూచించారు. ఇందుకుగాను హాల్ టికెట్‌తోపాటు ఆధార్‌కార్డు కూడా తీసుకువచిచ సర్టిఫికెట్లను పొందగలరని సూచించారు.

133వ జయంతి వేడుకలు

జయంతి వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 24 ప్రభాతవార్త

జిల్లా కేంద్రగ్రంథాలయం -అనంతపురంలో అయంకి వెంకట రమణయ్య 133వ జయంతి జరుపు కోవడమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు ఎల్ ఎం. ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ విచ్చేసి అయ్యంకి చిత్రపటానికి పూలమాలలు వేసిని వాలులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ.. అయంకి గ్రంథాలయ పితా మహుడు గా పిలవబడుతూన్నడని గ్రంథాలయ ఉద్యమంలో జీవితం విశేష కృషి సల్పి గ్రంథాలయ పితామహుడుగా పేరొం దినారని, గ్రంథాలయ సర్వస్వం అను పత్రికను 1916లో స్థాపించారు. ఆయుర్వేదం, ప్రకృతి వైద్యంలో సిద్ద హస్తుడు అని అయంకి సేవలు మనం మరచి పోలేమని కొనియాడారు. అలాగే గుర్రంజాషువా వర్దంతి జరుపు కోవడమైంది. ఈ కార్యక్రమం మాజీ అధ్యక్షులు ఎల్‌ఎం.మోహన్‌రెడ్డి, ఉప గ్రంథాలయ అధికారి వి.సుబ్బరత్నమ్మ, ఇంతియాజ్ అహ్మద్, బాషా, కావేరి, మల్లికార్జున, సిబ్బంది గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందనలో ఇచ్చిన అర్జీలకు పరిష్కారం చూపలేదు

- అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు - సాకే హరి

మాట్లాడుతున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జులై 24 ప్రభాతవార్త

.పేదరికంతో కుమిలి పోతున్న సమస్యలు పరిష్కరించాలని తిరుగుతూనే ఉన్నాం.. అధికారులు వింటూనే ఉన్నారు తప్ప ప్రయోజనం లేదని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. సోమవారం స్పందన కార్యక్రమానికి సమస్యలు తీరాలని గంపెడాశతో దూర ప్రాంతాల నుంచి వచ్చి న ఎస్సీ, ఎస్టీ అర్జీదారులతో జిల్లా కలెక్టర్ గౌతమిని సాకే హరి కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందించారు. అనంతరం సాకే హరి పత్రికా సమావేశంలో మాట్లాడుతూ.. కూలీ పనులు చేసుకునే పేదల సమస్యలు అనేకంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని ఎన్నో ఏళ్లుగా కాళ్లరిగేలా తిరగడం బాధాకరమన్నారు. కావున వెంటనే సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు అంకె తిప్పేస్వామి, శింగం పల్లి కేశవ, దొనతిమ్మప్ప, డాబా రమేష్, నాగరాజు, రేకుల కుంట రామాంజినేయులు, రామకృష్ణ, శ్రీరాములు, శివ, అనంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మేపర్తిలో ఇంటింటి ఓటరు సర్వే

ఓటరు సర్వే నిర్వహిస్తున్న దృశ్యం

రాప్తాడు, జులై 24 ప్రభాతవార్త

ఓటర్ల జాబితా సవరణ చేపట్టిన ఇంటింటా సర్వే త్వరితగతిన పూర్తి చేస్తామని నరసింహారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని బొమ్మపర్తి గ్రామంలో సోమవారం ఇంటింటా ఓటరు సర్వే కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న అధికార పార్టీ బిఎల్ ఏలు బూత్ స్థాయి అధికారులు (బిఎల్‌ఓలు)తో కలిసి ఇంటింటా ఓటరు సర్వే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బిఎల్‌ఓలతో కలిసి తమ పరిధిలో ఉన్న ప్రతి ఇంటికీ ఓటరు జాబితాలలో వెళ్లి, లిస్టులో పేర్లు ఉన్న వ్యక్తుల గురించి ఆరా తీస్తూ ఏదైనా మార్పులు చేర్పులు ఉంటే అక్కడికక్కడే అధికారులతో కలిసి సవరణ ప్రక్రియ చేపడుతున్నామని తెలిపారు.

బోగస్ ఓట్లను తొలగించండి

- నగర మహిళ అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి

ఓటర్ల జాబితాలను పరిశీలిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 24 ప్రభాతవార్త

అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇన్‌చార్జ్ ఆదినారాయణ పిలుపు మేరకు సోమవారం 65, 66, 67, 68, 69, 70, 71 బూత్‌లకు సంబంధించిన బిఎల్‌ఓలతో మాట్లాడి, వారితో కలిసి ఇంటింటికీ ఓటర్ సర్వే నిర్వహిస్తూ సర్వే సజావుగా సాగాలని ఎటువటి అవకతవకలు పాలు పడకూడదని, చనిపోయిన వారి ఓట్లన్నీ తొలగించాలని తెలుగు మహిళా నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి కోరారు. ఒకే ఓటు రెండు లేదా మూడు చోట్ల ఉన్న వాళ్ల ఓట్లని పరిశీలించి తొలగించాలని సూచించిన నగర తెలుగు మహిళా అధయక్షురాలు పి.విజయశ్రీరెడ్డి, డివిజన్ ఇన్‌చార్జ్ వి.శ్రీనివాస్‌రెడ్డి బూత్ కన్వీనర్లు రామాంజినేయులు బాబా ఫకృద్దీన్, శ్రీనివాసులు, సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా మా కక్షిదారుడు పి.చంద్రశేఖర్‌రెడ్డి, S/o పి.నరసింహారెడ్డి, గోరంట్ల పట్టణం, మండలం షెడ్యూలు దాఖలా ఆస్తిని హక్కుదారులైన సి.నరిసిరెడ్డి, సి.రాజారెడ్డి, S/o లేట్ సుబ్బిరెడ్డి, రెడ్డివారి వీధి, గోరంట్ల పట్టణం, మండలం అనువారి నుండి 26-12-2020వ తేదీన **Rs.88,000,000/-** (అక్షరాల యెనభై యెనిమిది లక్షల రూపాయలు)కు కొనుగోలు చేయుటకు ఒప్పుకొని అదే రోజున **Rs.33,000,000/-** (లక్షరాలా ముప్పైమూడు లక్షలు రూపాయలు) అడ్వాన్సుగా చెల్లించగా అదే రోజున మా కక్షిదారుడి పేరున **Sale Agreement** ను వ్రాయించి ఇవ్వడమైనది. సదరు అగ్రిమెంటు ప్రకారం మా కక్షిదారుడు మిగితా బ్యాలెన్సు మొత్తము **Rs.55,000,000/-** లును చెల్లించి రిజిష్టరు చేసుకొనుటకు శిద్ధముగా వుండి విక్రయదారులను పలుమార్లు సంప్రదించినా వారు షెడ్యూలు దాఖలా ఆస్తిని రిజిష్టరు చేసి ఇచ్చుటకు కాలహరణము చేస్తున్నందున ఫైవారికి 19-12-2022వ తేదీన నోటీసు ఇవ్వడం జరిగినది. అయిననూ వారు రిజిష్టరు చేసివ్వనందున మా కక్షిదారుడు గౌ॥ అదనపు జిల్లా జడ్జి, హిందూపురం వారి కోర్టు నందు **O.S.No.20/2023** క్రింద పై తెలిపిన వారిద్దరిపై దావాను దాఖలు చేసినాడు. సదరు దావాతో పాటు షెట్యూలు దాఖలా ఆస్తిపై ఎలాంటి లావాదేవీలు జరుపకుండా ఉత్తర్వుల కొరకు **I.A.88/2023** పిటీషన్ కూడా దాఖలు పరచినాడు. సదరు దావా మరియు పిటీషన్ కోర్టులో పెండింగులో ఉన్నాయి. ఇట్లుండగా పై తెలిపిన ఇద్దరూ కుమ్మక్కై కోర్టులో పెండింగులో ఉన్న దావాను మరుగుపరచి షెడ్యూలు దాఖలా ఆస్తిని మోసపూరితముగా ఇతరుల పేరున రిజిష్టరు చేయుటకు ప్రయత్నించుచున్నారని మా కక్షిదారునికి తెలియవచ్చినది. కనుక షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవరేగాని ఎలాంటి క్రయ, విక్రయములుగానీ, విక్రయపు అగ్రిమెంట్లుగానీ మరియు ఎలాంటి లావాదేవీలు జరిపిన యెడల అవి చెల్లనేరవని, అటువంటి లావాదేవీలు జరిపినవారిపై మా కక్షిదారుడు తీసుకొబోవు యావత్తు చట్టరీత్యా చర్యలకు బాధ్యులవుదురని తెలియజేయడమైనది.

షెడ్యూలు

పుట్టపర్తి ఆర్.డి. పరిధిలో ఉన్న ఆస్తి, యస్.ఆర్.డి. చిలమత్తూరు మరియు గోరంట్ల రెవిన్యూ స్థానిక పరిమితుల పరిధిలో గ్రామం మరియు గ్రామ పంచాయతీ

BABU	S.NO-L	A-C	A-C	HECTORS
Govt Dry	364-3	1-77 పైకి	1-00	404

సరిహద్దులు:(తూర్పు) – కక్కల నరసింహప్ప భూమి, **(పశ్చిమ)** – మరువ కాలువ మరియు రోడ్డు గోరంట్ల నుండి సింగిరెడ్డిపల్లి వరకు, **(ఉత్తరం)** – కక్కల లక్ష్మీనారాయణప్ప భూమి, **(దక్షిణం)** – ప్రతివాదుల భూమి.

టి.సంపత్‌కుమార్, అడ్వకేట్,
# 24-3-33/9, రోడ్ నెం. 2, పద్మావతి నగర్, మోతుకపల్లి, హిందూపురము,
Mobile : 94947 05050, 91820 32022

వందపడకల ఆసుపత్రి భవన నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

టిడ్కో గృహాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

తాడిపత్రిఅర్బన్, జూలై 24 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ఆసుపత్రిపాలెంలో నూతనంగా చేపడుతున్న వంద పడకల ప్రభుత్వాసుపత్రి భవన నిర్మాణం పనులను సోమవారం ఎమ్మెల్యే కేతి రెడ్డి పెద్దారెడ్డి పరిశీలించారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని ఆయన కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అదేవిధంగా పుట్లూరురోడ్డులోని ఆర్డీటి కాలనీలో వున్న టిడ్కో గృహాలను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఎమ్మెల్యే తెలియచేశారు. అనంతరం తాడిపత్రి పట్టణంలోని అంబేద్కర్‌కాలనీలో పర్యటించి కాలనీ వాసుల యోగక్షేమాలతో పాటు వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు పెట్టుబడి సాయాన్ని తెలంగాణను చూసి ఏపి నేర్చుకోవాలి

- ఆగస్టు 7న విజయవాడలో మహాధర్నా

- ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.వివి.ప్రసాద్

అనంతపురం, జులై 24 ప్రభాతవార్త బ్యూరో

.రైతన్నలకు పెట్టుబడి సాయం 10వేలు ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వాన్ని చూసి ఏపి నేర్చుకోవాలని సిపిఐ అనుబంధం ఏపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి.ప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం రైతుల సమస్యలు వెంటనే పరిష్కరించాలంటూ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. రైతు భరోసా పేరుతో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని కలుపుకుని 13,500 ఇస్తూ రైతులను మోసగించుతున్నారని రాష్ట్ర ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. పంటల భీమా పరిహారంగా మారిందని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలనే కనీస మానవతా విలువలు సైతం సీఎంజగన్ మరిచాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆగస్టు 7న విజయవాడలో రైతుల ఆధ్వ ర్యంలో మహాధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ మాట్లాడుతూ.. ప్రకృతి విపత్తులతో రైతులు ఆత్మహ త్యలు చేసుకుంటున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి డి.చిన్నప్ప యాదవ , సిపిఐ, రైతు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నక్కలగుట్ట కాలనీ స్థానాన్ని కాపాడండి

- రోడ్డెక్కిన సోమందేపల్లి సర్పంచు, నిరుపేదలు - సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన

- విచారణ చేసి చర్యలు తీసుకుంటాం : సబ్ కలెక్టర్ కార్తిక్

రోడ్డుపై బైఠాయించిన నిరసన తెలుపుతున్న దృశ్యం

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆందోళనకారులు

పెనుకొండ, జూలై 24 ప్రభాతవార్త

సోమందేపల్లి మండల కేంద్రంలో నక్కలగుట్ట కాలనీలో విలువైన భూమిని కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ సర్పంచు గంగాదేవి నరసింహమూర్తి ఆధ్వ ర్యంలో ఇల్లు లేనినిరుపేదలు పెనుకొండ సబ్ కలెక్టర్‌కార్యాలయం ముందు సోమవారం రోడ్డుపై బైఠాయించి నరసన చేపట్టారు. తక్షణ విచారణ చేసి అర్హులైన వారికి మాత్రమే ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కార్యాలయం ఎదురుగా బైఠాయించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆందోళనకారులుమాట్లాడుతూ..నక్కలగుట్ట కాలనీలో అక్రమ కట్టడాలు తొలగించి గుడి బడికి స్థలం కేటాయించాలన్నారు. సోమందేపల్లి గ్రామ నిరుపేదల ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలకు ఇంటి స్థలాలు లేవన్నారు.

ప్రభుత్వం ఇందిరమ్మ ఫేస్ 3 క్రింద 59.74 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుందన్నారు. 37.33 ఎకరాల్లో 1101 ప్లాట్లు లే అవుట్ స్కెచ్ మేరకు 620 మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు మంజూరు చేశా రని వివరించారు. హెచ్‌ఎస్‌ఆర్డిఎస్ 14/1420 తేదీ 20.10. 2010న ఇచ్చి న పట్టాలకు ఇప్పటి వరకు రెవెన్యూ అధికారులు స్థలాలు చూపలేదని విమర్శించారు. కొంత మందికి పట్టాలు లేకపోయినా హైకోర్టు లో పెండింగ్ కేసు నడుస్తున్న అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. అక్రమన దారుల చేతుల్లో ఉన్న మిగులు భూమిని ప్రభుత్వము స్వాధీనం చేసుకుని ప్రజా అవసరాలకు ఉపయోగించాలని డిమాండ్ చేస్తూ సబ్‌కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. సబ్ కలెక్టర్ కార్తిక్ మాట్లాడుతూ.. తక్షణం విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇంటి పట్టాలు మంజూరు చేస్తామన్నారు. అక్రమదారులు నుంచి భూమి కబ్జాను అరికడతామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నయసి ఒహామూర్తి, నాగిని చెరువు సర్పంచు అంజినాయక్, ఎల్లారెడ్డి, ఈశ్వ ర్‌రెడ్డి, వైస్ ఎంపిపి వెంకట నారాయనరెడ్డి, యస్‌ఎం. బాషా, చాలకూరు జగదీష్, రవీంద్రరెడ్డి తది తరులు పాల్గొన్నారు.

మహాశక్తి చైతన్య రథంను ప్రారంభించిన పల్లె

మహాశక్తి చైతన్య రథంను ప్రారంభి స్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

పుట్టపర్తిటౌన్, జులై 24, ప్రభాతవార్త

పుట్టపర్తిలోని సత్యమ్మగుడి వద్ద మహాశక్తి చైతన్య రథంను మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సోమవారం ఉదయం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టోలో మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. మహిళల కోసం ప్రకటించిన పథకాలన్నీ ఎంతో ఉపయోగపడతాయని, వీటిని 40 రోజుల పాటు నియోజకవర్గంలో చైతన్య రథం ద్వారా ఇడిపి మహిళలు కార్యకర్తలు ప్రజలకు వివరిస్తారన్నారు. మహాశక్తి పథకం ద్వారా మహిళలకు ఉపాధి కల్పించే దిశగా అభివృద్ధికి బాటలు వేయడానికి చంద్రబాబు ప్రత్యేకంగా ప్రణాళిక రచించారన్నారు. ఇంట్లో ఎంతో మంది పిల్లలు ఉన్న అందరికీ విద్య కోసం ఒక్కొక్కరికి యేడాదికి రూ.15 వేలు, ఉచిత బస్సు ప్రయాణం, యేడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు, ఉచితంగా అందిస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజలు దీంతో లబ్ధి పొందుతారన్నారు. అనంతం అక్కడ ఉన్న చిరువ్యాపారుల ను పలుకరించి వారి వ్యాపారాల గురించి పల్లె అడిగి తెలు సుకున్నారు. ఈ కార్య క్రమం లో టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజినేయులు, నాయకులు మహమ్మద్ రఫీ, సామ కోటి ఆదినారాయణ, సాలక్క గారి శ్రీనివాసులు, బొమ్మయ్య, మనో హర్‌మాల, కోనంకి గంగాధర్, జయప్రకాష్ పలువురు మమిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను తక్షణం పరిష్కరించండి

- జిల్లా ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

పిటిషనర్లతో సమస్యలు అడిగి తెలుసు కుంటున్న ఎస్పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, జులై 24, ప్రభాతవార్త

జిల్లానలు మూ లల నుండి పోలీస్ కార్యాల యంకు విచ్చేసి ప్రజలు అందిస్తున్న స్పందన అర్జీల ను తక్షణం పరిష్కరించాలని సంబందిత అధికారు లకు జిల్లా ఎస్పి ఎస్.వి. మాధవ రెడ్డి ఆదేశించారు. సోమవారం స్పందన గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలతో 47 పిటిషన్లను స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులతో ఎస్పి స్వయంగా సమస్యలను అడిగి తెలుసుకొని సంబందిత పోలీస్ అధికారులతో చర్చించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పి తో పాటు అదనపు ఎస్పి ఎన్.విష్ణు, దిశ డి ఎస్పి వరప్రసాద్, లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా సాకే లోకనాథ్

సాకే లోకనాథ్

శింగనమల, జులై 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని బండమీదపల్లి గ్రామానికిచెందిన సాకే లోకనాథ్‌ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సాకే లోకనాథ్ మాట్లాడుతూ.. తనకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, సింగిల్ విండో బొమ్మనశ్రీరామిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న ఎన్నికల్లో వైకాపా బలోపేతానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించండి

- పిఆర్సి కమిషన్ లేకుండా నేరుగా పిట్‌మెంట్ ప్రకటించాలి - ఫోర్టో నేతలు

అంకాల కొండయ్య

అనంతపురం న్యూటౌన్, జులై 24 ప్రభాతవార్త

అంతర్జాలంలో గూగుల్ మీట్ ద్వారా జరిగినటువంటి ఫోర్టో రాష్ట్ర కార్య వర్గ సమావేశంలో చైర్మన్‌కరణం హరి కృష్ణ, ముఖ్య సలహదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, రాష్ట్ర నాయకులు అంకాల కొండయ్య, బలివాడ ధనుంజయరావు, వెంకటరెడ్డి, మాగంటి శ్రీనివాసరావు, తాళ్లూరి రామకృష్ణ, పిసిని వసంతరావు, దొడ్డ ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ.. బదిలీలు, పదోన్నతలు, పిఆర్‌పో ర్షెంట్, పిజిటిలకు క్యాడర్ స్ట్రెంత్ వివరాలు పంపడంలో, పొజి షన్ ఐడి ఇవ్వటంలో ఆలస్యం కావడంతో ఉపాధ్యాయుల జీతాలు చెల్లింపు ఆలస్యాన్ని నివారించి జీతాలు త్వరితగతిన చెల్లింపుకు కృషి జరగాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఫోర్టో సెక్రెటరీగా జనరల్‌గా ఎస్ఎల్‌టిఎ రాష్ట్ర అధ్యక్షులు అంకాల కొండయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార ప్రతిని ధులుగా చల్లగుండ్ల శ్రీనివాసరావు, మాగంటి శ్రీనివాసరావు బోనెల రమేష్ ఎన్నికయ్యారు. రాష్ట్ర వ్యాప్త ఫోర్టో కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు.

ఆత్మకూరులో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం ఏర్పాటు

రోగులకు వైద్యం అందిస్తున్న ఆయుర్వేద వైద్యులు

ఆత్మకూరు,జూలై24 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఆత్మకూరులో ఎస్ ఎస్, ఆయుర్వేద-హెర్బల్ ప్రాడక్స్ వారు సోమవారం ఆంజినేయ స్వామి దేవాలయం వద్ద ఆయుర్వేద వైద్యులు రాజశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను నిర్వహించారు. గ్రామంలో శ్వాస కోసవ్యాధ్లు లు, వాతవ్యాధులు, జీర్ణవ్యాధులు, అయాసం, అస్తమా,చర్మ వ్యాధుల వల్ల బాధపడే వారికి పరీక్షలు నిర్వహించారు.ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 150 మందికి పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు అందజేశారు.ఈ సందర్భంగా వైద్యులు రాజశేఖర్ మాట్లాడుతూ దీర్ఘకాలిక రోగాల నుంచి విముక్తి కోసం ఆయుర్వేద మందులు ఉపయోగాన్ని వివరించారు. ఇటీవల కాలంలో ఆయుర్వేద వైద్య విధానాన్ని ప్రజలు సద్వినియోగం, వాటి ద్వారా జరుగుతున్న ఉపయోగా లను,ప్రతీ ఒక్కరూ నేటి వాతావరణ మార్పులు వల్ల తీసుకోవాల్సిన జాగ్రతలు గూర్చి అవగాహన కల్పించారు. ప్రతి నెల ఆత్మకూరులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నాగేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి బార్‌కు గుర్తింపు రావడం హర్షణీయం - జూనియర్ సివిల్ జడ్జి రాకేష్

అధ్యక్షునిని సన్మానిస్తున్న జడ్జి మరియు న్యాయవాదులు

పుట్టపర్తిటౌన్, జులై 24, ప్రభాతవార్త

పుట్టపర్తి బార్‌కు గుర్తింపు లభించడం హర్షణీయమని జూనియర్ సివిల్ జడ్జి రాకేష్ న్యాయవాద బృందాన్ని అభినందించారు. సోమవారం పుట్టపర్తి కోర్టు హాలు నందు పుట్టపర్తి బార్‌కు గుర్తింపు లభించిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా కత్తి గంగిరెడ్డి బార్ అధ్యక్షునిగా ఎంపికైన సందర్భంలో పుట్టపర్తి బార్‌కు బార్ కౌన్సిల్ ఆఫ్ ఎపి నుండి గుర్తింపు తీసుకువచ్చే బాధ్యతను లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది. ఎపి బార్ కౌన్సిల్ గంగిరెడ్డి సమర్పించిన దరఖాస్తు లను ఆమోదిస్తూ పుట్టపర్తి బార్‌ను గుర్తిస్తూ ఆమోదం తెలిపింది. పెనుకొండ బార్‌తో నిమిత్తము లేకుండా ఇక పుట్టపర్తి స్వతంత్రంగా పని చేసుకునే స్థాయికి చేరింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పుట్టపర్తి బార్ మరింత ప్రగతి సాధించాలని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలవాలని జడ్జి ఆకాంక్షించారు. అధ్యక్షుని పనితీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా బార్ అధ్యక్షుడు గంగిరెడ్డి మాట్లాడుతూ, పుట్ట పర్తి కోర్టు రావడానికి కృషి చేశానాన్నరు. అదే విధంగా పుట్టపర్తి బార్‌కు సభ్యుల సహకారంతో బార్‌కు గుర్తింపు తీసుకు వచ్చానన్నారు. ము న్ముందు ప్రగతికి న్యాయ వాదుల సంక్షేమానికి పాటుపడ తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు వెంకటరమణప్ప, రహ మాన్, ఎన్.శ్రీని వాసులు, రాజేంద్రప్రసాద్ రెడ్డి, లెక్కల యదుభూషణ్, పూజారి ప్రసాద్, తలమర్ల హరికృష్ణ, భారతి, ఇందిరా, బిందు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన పట్ల కేంద్రం నిర్లక్ష్యం

- రాష్ట్ర యువజన శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి మన్నీల నాగేంద్ర

మాట్లాడుతున్న నాయకులు

అనంతపురం కల్చరల్, జులై 24 ప్రభాతవార్త

మణిపూర్ రాష్ట్రంలో గిరిజన తెగల మధ్య జరుగుతున్న ఘర్షణలను చల్లార్చకుండా నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం భారతావని తలదించుకునేలా ఉందని రాష్ట్ర యువజన శ్రామిక సంఘం ప్రధాన కార్యదర్శి మన్నీల నాగేంద్ర పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహం ఆవరణలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. మణిపూర్ రాష్ట్రం మంటల్లో కాలిపోతున్నా నరేంద్రమోదీ ఇప్పటి దాకా మాట్లాడకపోవడం చూస్తుంటే.. దీని వెనుక ప్రభుత్వ పెద్దల అండ దండల తోనే ఈ దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు.

35 లక్షల జనాభా కలిగిన రాష్ట్రంలో ఇంత పెద్ద సైన్యం, పోలీసులున్న భారత దేశం ఏమి చేయక చేతులు కట్టుకుని ఉందంటే కచ్చితంగా ఇది రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న బిజెపి, కేంద్రంలో ఉన్న పెద్దల సహకారంతోనే కొందరు దుర్మార్గమైన చర్యకు పాల్పడుతున్నారన్నారు. దేశచరిత్రలో మహిళలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారం చేసినా వీరిలో ఎలాంటి స్పందన లేదంటే ఇంత కంటే హేయమైన చర్య ఏముంటుందన్నారు. భారతదేశానికి సేవ చేసిన కార్గిల్ యుద్ధవీరుడు భార్యను కూడా వివస్త్రను చేసి చంపేసిన ఆ రాష్ట్ర కిరాయి మూకలను పబ్లిక్‌లో ఉరి తీసి భారతదేశ ప్రజలకు న్యాయం చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉం దన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నీలకంఠ, ఆంజినేయులు, వనమాల రమేష్, వెంకటేష్, రామాంజినేయులు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

27వ తారీఖున మున్సిపల్ ఆఫీస్ ముట్టడి - సిఐటియు నాయకులు

అనంతపురం, జులై 24 ప్రభాతవార్త

మున్సిపల్‌కార్మికులు 20 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న నేటికీ వారి జీతం నుంచి కటింగ్ అయినా ఈపిఎఫ్, సమస్యలు పరిష్కారం చేయడం లేదు. ఈపీఎఫ్‌లో కార్మికులకు డెత్ బెనిఫిట్స్ ఇప్పటి వరకు ఇప్పించకుండా కార్మిక కుటుంబాలను వేదిస్తున్న పరిస్థితి. ఈఎస్ఐ ద్వారా కార్మికులకు ఇప్పటికీ పూర్తిగా వైద్యం అందలేదు. కార్మికులకు సరెండర్ లీవ్ రెండు సంవత్సరాలు బకాయి ఉంది. ఇప్పటికీ ఇవ్వలేదు, అనంతపురం నగరపాలక సంస్థలో పని చేస్తున్న ఇంజనీరింగ్‌కార్మికులకు 2011 సంవత్సరంలో 11 నెలల ఈపీఎఫ్ బకాయి కార్మిక ఖాతాలో జమ కాని పరిస్థితి. ఈ నెల 27వ తేదీన మున్సిపల్ ఇంజినీరింగ్ పారిశుద్ధ్యం కార్మికులు విధులు ఆపేసి మున్సిపల్ ఆఫీస్ ముట్టడి చేయబోతున్నాం అని మున్సిపల్ కమిషనర్ భాగ్యలక్ష్మికి అనుమతివ్వాలని కరపత్రం ద్వారా తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. నాగభూషణం, సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి వెంకట నారాయణ, మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి ఆదినారాయణ, మున్సిపల్ నగర అధ్యక్ష కార్యదర్శులు బండారు ఎర్రిస్వామి, సాకే తిరుమలేష్, కుమార్, రవి, రాఘవ, ఇంజినీరింగ్ విభాగం నాయకులు ఓబుళపతి, మురళీ, రాయుడు, లక్ష్మినరసమ్మ, ఇంజినీరింగ్ విభాగం, పారిశుద్ధ్య కార్మికులు 50 మంది పాల్గొనడం జరిగింది.

మణిపూర్ హింసకు కారకులైన వారిని శిక్షించాలి

- ఇలాంటి ఘటనలతో మానవ, ప్రజాస్వామ్యం హననం

- మౌన ప్రదర్శనలో అనంత పౌర స్పందన వేదిక నాయకులు

నరసన తెలియజేస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జులై 24 ప్రభాతవార్త

మణిపూర్‌లో జరిగిన హింసలకు కారకులైన వారందరినీ కఠినంగా శిక్షించాలని, తక్షణమే మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని అనంత పౌర స్పందన వేదిక నాయకులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ డిమాండ్ చేశారు. మణిపూర్‌లో హింస సంఘటనలు నిర్మూలించి శాంతి నెలకొల్పాలని, ఆ రాష్ట్ర ప్రజలకు సంఘీభావంగా అనంత పౌరస్పందన వేదిక ఆధ్వర్యంలో మౌనప్రదర్శన, మానవహారంను సోమవారం నిర్వహించారు. నగరంలోని టవర్‌క్లాక్ సర్కిల్ నుంచి మౌన ప్రదర్శనంగా సప్తగిరి సర్కిల్ వరకు చేపట్టి అక్కడ మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఇందులో పెద్ద ఎత్తున విద్యార్థులు, ప్రజా సంఘాల నాయకులు హాజరై మణిపూర్ ప్రజలకు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గేయానంద్‌తో పాటు రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శీలా జయరామప్ప, మానవ హక్కుల వేదిక ఎస్‌ఎం బాషా, డాక్టర్ వీరభద్రయ్య, సీనియర్ పాత్రికేయులు సువర్ణ రమేష్, విద్యాన్ విశ్వం విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ ఏజి.రాజమోహన్, ఎంఎన్‌టి.రాజు, రెడ్స్ భానుజా, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, ప్రజా పరిరక్షణ వేదిక బోస్, పట్టణ పౌర సంఘాల నాయకులు వి.రామిరెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గేయానంద్ మాట్లాడుతూ.. మణిపూర్ సంఘటన మానవ సమాజాన్ని కలిచి వేస్తోందన్నారు. మణిపూర్ రాష్ట్రంలో అల్లర్లు, దాడులతో అట్టుడికి పోతోందన్నారు. ఇంతటి మారణ కాండ జరుగుతున్నా అక్కడి ప్రభుత్వాలు, పోలీసు యంత్రాంగం నియంత్రించడంలో ఘోరంగా విఫలం చెందాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్యామల, రాజేశ్వరి, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజినమ్మ, ప్రజారోగ్య వేదిక కన్వీనర్ శ్రీనివాసరావు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, ఎస్‌ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, శివ, ఆవాజ్ జిల్లా అధ్యక్షులు వలి, నగర నాయకులు మసూద్, సిఐటియు నాయకులు వెంకటనారాయణ, పట్టణ పౌర సంఘాల నాయకులు ప్రకాష్, జెవివి జిల్లా నాయకులు రామిరెడ్డి, పాత్రికేయులు షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం కృషి

- జగనన్న ప్రీ కిట్లను పంపిణీ చేస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత

.చిన్నారులకుల జగనన్న ప్రీ కిట్లను పంపిణీ చేస్తున్న లిఖిత

పామిడి, జులై 24 ప్రభాతవార్త

అంగన్‌వాడి వ్యవస్థ బలోపేతానికి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత పేర్కొన్నారు. స్థానిక శ్రీ దత్తాత్రేయ దేవాలయం సమీపంలోని అంగన్‌వాడి కేంద్రం నందు సోమవారం వివిధ అంగన్‌వాడి కేంద్రాల్లో విద్యనభ్యశిస్తున్న చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న జగనన్న ప్రీ కిట్లను పంపిణీ చేస్తున్న ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారాన్ని తీసుకోవటం కారణంగా ఆరోగ్య వంతమైన జీవితాన్ని పొందవచ్చన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులు, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలకు పౌష్టికాహారాన్ని అందిస్తుందని తెలిపారు. చిన్నారులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు అంగన్‌వాడి వ్యవస్థ ద్వార అక్షరాలను దిద్దిస్తున్న ప్రభుత్వం వారికి అన్నివిధాల సౌకర్యాల ను కల్పిస్తుండటం గర్వించదగ్గ విషయం అన్నారు. అంగన్‌వాడి వ్యవస్థను బలోపేతం చేస్తూనే అన్నివిధాల సౌకర్యాను కల్పిస్తున్న నేపద్యంలో అంగన్‌వాడి కార్యకర్తలు చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రామలక్ష్మమ్మ, అంగన్‌వాడి కార్యకర్తలు జయంతి, షేకున్‌బీ, జే.ఎల్.నారాయణమ్మ, భారతి, త్రివేణి, రజని, అనిత, యశోధ, జ్యోతి, రెహన, నారాయణమ్మ, సచివాలయ మహిళా పోలీ సులు రాధ, శిల్ప, చిన్నారులు వారి తల్లులు తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన సాకే భారతి

- డిజిహెచ్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనుగ గోపాల్

సాకే భారతిని సన్మానిస్తున్న దృశ్యం

శింగనమల, జులై 24 ప్రభాతవార్త

చదువుకు పేదరికం అడ్డు కాదని చదువుల తల్లి సాకే భారతి నిరూపించిందని డిజిహెచ్‌ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మీనగ గోపాల్ పేర్కొన్నారు. సోమవారం ఆయన రసాయన శాస్త్రంలో పిహెచ్‌డి సాధించి రాష్ట్ర గవర్నర్ నజీర్ చేతులు మీదుగా డాక్టరేట్ పొందిన సాకే భారతిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఆమె ఎదుగుదలకు దళిత ఇండస్ట్రీయల్ అసోషియేషన్ తరుపున భారతి సొంతంగా ఇండస్ట్రీయల్ ఏర్పాటు చేసుకోవడానికి జిల్లా పరిశ్రమల శాఖ తరుపున ఆమెకు యూనిట్‌ను అందించడంలో తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిజిహెచ్‌ఎస్ నాయకులు వజ్రకరూరు మేరి, రేణుమాకులపల్లి బి.రమేష్, ప్రణవి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల కో కన్వీనర్ ఫాల్తూరు ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు సాధారణం..పనితీరు ప్రథమం

ప్రసంగిస్తున్న పిసి కమిటీ చైర్మన్ రామకృష్ణ

నార్పల రూరల్, జూలై 24 ప్రభాతవార్త

ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సాధారణమని అక్కడ పనిచేసిన పనితీరు ప్రథమంగా ఆ పాఠశాల, గ్రామం, ఆ విద్యార్థుల గుండెల్లో నిలిచిపోతుందని పిసి కమిటీ చైర్మన్ వి.రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌డబ్ల్యు స్కూల్‌లో బదిలీ అయిన ఉపాధ్యాయురాలు హిమబిందుకు పిసి కమిటీ చైర్మన్ రామకృష్ణ అధ్యక్షతన ప్రత్యేక సన్మాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పిసి చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ హిమ బిందు పాఠశాలలో చాలా బాగా పని చేసి విద్యార్థుల మనసు దోచుకుందని ఆమె ఎక్కడ పనిచేసినా మాకు ఎప్పుడూ గుర్తుండి పోతుందన్నారు. కొత్తగా పాంశాలకు వచ్చిన ఉపాధ్యాయులు మస్తాన్ కూడా బాగా పనిచేసి విద్యా ర్థులు గుండెల్లో నిలిచిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు హిమబిందును విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎపి గణేష్, పిసి కమిటీ సభ్యులు బిపి ఆదినారాయణ, ఎస్.మణి, ఎస్.నాగలక్ష్మి, ఎస్.లక్ష్మీకాంతమ్మ, టి.సంధ్య, బాలసంజప్ప, బి.అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

ఎపిసిపిఎస్ఈఎ నూతన కార్యవర్గం ఎన్నిక

నూతన కార్యవర్గం సభ్యులు

అనంతపురం న్యూటౌన్, జులై 24 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ఎపిసిపిఎస్ ఈఎ నూతన కార్యవర్గంను రాష్ట్ర పరిశీలకులు రామాంజి యాదవ్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా బిఎల్ వెంకటేషులు, ప్రదాన కార్యదర్శిగా వై.రామన్న, సంయుక్త అధ్యక్షులుగా విఎల్.కళ్యాణ్ చక్రవర్తి, గౌరవ అధ్యక్షులుగా గోపాలప్ప, మహిళా అధ్యక్షు రాలుగా వి.అర్చన, ట్రెజరర్‌గా, గోపాల్‌నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ప్రేమనాథ్‌రెడ్డి, భాగ్యరాజ్, చంద్రశేఖర్, శర్మస్ సాహెబ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.